

# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

సంపూర్ణ అభివృద్ధి దిశగా..
150రోజుల కూటమి
పాలనపై డిప్యూటీ సీఎం వ్యాఖ్య

6

ఎమ్మెన్సీ మద్యం
కంపెనీలను తరిమేశారు
- వైసీపీపై మంత్రి కొల్లు ఆగ్రహం

6



# సంక్షేమం.. అభివృద్ధి.. సుపరిపాలన

- ఇదే ఎన్డీయే ప్రభుత్వ విధానం
- రేషన్, ఆధార్ ఉంటే దీపానికి అర్హులే
- వాట్సాప్ మెసేజ్‌తోనే ధాన్యం కొనుగోలు
- ప్రతి ఇంటికీ కుళాయి నీళ్లు ఖాయం..
- ఎన్ని ఉద్యోగాలిస్తే.. అంత ప్రోత్సాహకాలు
- వాట్సాప్ ద్వారా 150 ప్రభుత్వ సేవలు
- శాసన సభలో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ
- 162 రోజుల కూటమి పాలనపై ప్రసంగం

2



## టూరిజం, క్రీడా పాలసీలకు ఆమోదం

- అమరావతి నిర్మాణానికి కొత్తగా టెండర్లు
- కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు
- జ్యుడీషియల్ ప్రివ్యూ రద్దుకు నిర్ణయం
- పీఎం ఆవాస్ యోజన 2.0కు ఒప్పందం
- లోకాయుక్త నియామకంపై చట్ట సవరణ
- రూ.85 వేల కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- నేరాల నియంత్రణకు పీడీ యాక్ట్ పటిష్టం
- ఏపీ క్యాబినెట్‌లో కీలక నిర్ణయాలు

అమరావతి (చైతన్యరథం): సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన బుధవారం సమావేశమైన మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. క్యాబినెట్ ఆమోద ముద్ర వేసిన వాటిలో ఏపీ టూరిజం పాలసీ, క్రీడా పాలసీ, లోకాయుక్త చట్టసవరణ బిల్లు, జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు, పీఎం ఆవాస్ యోజన 2.0 ఒప్పందం, రూ.85 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఎస్‌ఐపీబీ నిర్ణయం, అమరావతి నిర్మాణ పనులకు కొత్తగా టెండర్లు వంటి అంశాలు ఉన్నాయి. అలాగే మరికొన్ని అంశాలకు సంబంధించి క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

### క్యాబినెట్ ఆమోదం పొందిన నిర్ణయాలు

ఏపీ టూరిజం పాలసీకి క్యాబినెట్ ఆమోదం తెలుపుతూ పర్యాటక ప్రాజెక్టులకు సంబంధించి పరిశ్రమ హోదా కల్పించేలా నిర్ణయం తీసుకుంది. జ్యుడీషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు ఆమోదం తెలుపుతూ ఏపీ ఇన్‌ఫ్రా ట్రాన్స్‌పరెన్సీ యాక్ట్ 2019ను తిరిగి కొనసాగించేందుకు నిర్ణయం తీసుకుంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో స్థానిక సంస్థలలో చైర్మన్లపై అవిశ్వాసం పెట్టే గడువును నాలుగేళ్ల నుంచి రెండేళ్లకు కుదించే అంశంపై చట్ట సవరణకు ఆమోదం తెలిపారు. అలాగే 2024 -25 కొత్త క్రీడా పాలసీకి ఆమోదముద్ర వేయడంతో పాటు డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ పేరును ఈగల్‌గా(ఎలైట్ యాంటీ నార్కోటిక్ గ్రూప్‌గా) మారుస్తూ తీర్మానం చేసింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కోసం గృహనిర్మాణ శాఖ చేసుకోబోయే ఒప్పందానికి, ఏపీ టవర్స్ లిమిటెడ్‌ను ఏపీ ఫైబర్ నెట్‌లో విలీనం చేసేందుకు క్యాబినెట్ ఆమోదించింది. ఏపీ టవర్స్ లిమిటెడ్ మూలధనం, ఆస్తులు, అప్పులు బదలాయిస్తూ ప్రతిపాదన చేశారు. లోకాయుక్త చట్టసవరణ బిల్లు ఆమోదం తెలుపుతూ లోకాయుక్త నియామకంలో ప్రతిపక్ష నేత లేనప్పుడు ఎలా వ్యవహరించాలనే దానిపై చర్చించారు. పార్లమెంటులో అనుసరించిన విధానాన్ని కొనసాగించాలని నిర్ణయించారు. నేరాలను నియంత్రించేం దుకు పీడీ యాక్ట్‌ను పటిష్టం చేస్తూ సవరణ బిల్లు, రాష్ట్రంలో రూ.85 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఎస్‌ఐపీబీ నిర్ణయానికి, దేవాలయ కమిటీల్లో ఇద్దరు సభ్యులకు చోటు కల్పించేలా చట్ట సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. కొత్తగా టెండర్లు పిలిచి అమరా వతి నిర్మాణ పనులు చేసేలా సాంకేతిక కమిటీ ఇచ్చిన ప్రతిపాదనలకు క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది.



## విద్యాశాఖ మాజీ ఆర్జేడీ రాఘవరెడ్డి దురాగతాలపై చర్యలు

- ఇప్పటికే ప్రాథమిక విచారణలో అక్రమాల నిర్ధారణ
- 45 రోజుల్లో దర్యాప్తు పూర్తిచేసి.. క్రమశిక్షణా చర్యలు
- శాసనమండలిలో విద్యా మంత్రి నారా లోకేష్

5

## విద్యుత్ పాపం వైసీపీదే!



- అసమర్థ పాలనతో ప్రజలపై రూ.20 వేల కోట్ల భారం
- మిగులు విద్యుత్‌తోవున్న వ్యవస్థను నాశనం చేశారు
- సోలార్, విండ్ విద్యుదుత్పత్తిపై దృష్టిపెట్టిందే లేదు
- కొనుగోళ్ళలో అనుయాయులకు కోట్లు దోచిపెట్టారు
- ఐదేళ్లలో 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచింది వైసీపీనే..
- విద్యుత్ రంగంలో రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించాం
- శాసన మండలిలో విద్యుత్ మంత్రి గొట్టిపాటి

5

## బుడమేరుకు వరద.. గత ప్రభుత్వ నిర్లక్ష్యమే

జలవనరుల మంత్రి నిమ్మల 7

## మడకశిరలో రూ.1430 కోట్లతో భారీ పరిశ్రమ

7

- ప్రత్యక్షంగా 565 మందికి ఉద్యోగావకాశాలు
- కల్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ ఏర్పాటుకు సిద్ధం
- బీసీ సంక్షేమం, చేనేత జౌళి మంత్రి సవిత

## టిడ్కో లబ్ధిదారులను వైసీపీ దారుణంగా మోసగించింది: మంత్రి పొంగూరు నారాయణ

6

## ఆసుపత్రులను పిండేశారు.. సిండికేట్‌గా దండేశారు..!

- ఎన్టీఆర్ వైద్యసేవలో వైసీపీ సానుకూల ఉద్యోగుల దందా
- భూమిని ఆక్రమించుకున్నాడని ఏసీబీ డీఎస్పీపై బాధితుడు ఫిర్యాదు
- అనంతపురం జిల్లాలో 10 ఎకరాలు పైన ఉన్న రైతులకు కూడా ప్రభుత్వ పథకాలు అందించాలని జిల్లా వాసులు విజ్ఞప్తి

7



## జన ఔషధికి వైసీపీ ద్రోహం



- జనరిక్ మందులపై నిర్లక్ష్యం చూపించారు
- పేదల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధి లేకపోవడమే
- రాష్ట్రంలో 215 పీఎంబిజేకేలే ఉన్నాయి..
- మండలకేంద్రాల్లో పీఎంబీజేకే ఏర్పాటుకు సీఎం ఆదేశం
- శాసన సభలో వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ వెల్లడి

5

చైతన్యరథం

# సంక్షేమం.. అభివృద్ధి.. సుపరిపాలన

- ఇదే ఎన్డీయే ప్రభుత్వ విధానం
- రేషన్, ఆధార్ ఉంటే దీపానికి అర్హులే
- వాట్సాప్ మెసేజ్‌తోనే ధాన్యం కొనుగోలు
- ప్రతి ఇంటికీ కుళాయి నీళ్లు ఖాయం..
- ఎన్ని ఉద్యోగాలిస్తే.. అంత ప్రోత్సాహకాలు
- వాట్సాప్ ద్వారా 150 ప్రభుత్వ సేవలు
- శాసన సభలో సీఎం చంద్రబాబు ప్రసంగం
- 162 రోజుల కూటమి పాలనపై నివేదిక



అమరావతి (చైతన్య రథం): 'సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ఎన్డీయే విధానం. పేదల ఆదాయం పెరగాలి. ఖర్చులు తగ్గాలి. ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలే ధ్యేయంగా పనిచేస్తాం. సూపర్-6, మేనిఫెస్టో హామీలను అమలు చేస్తూ ముందుకెళు తున్నాం. సంక్షేమం ప్రారంభమైంది టీడీపీ ఆవిర్భావం తోనే. ప్రతి మనిషికి కూడు,గూడు, గుడ్డ ఉండాలనేది ఎన్టీఆర్ ఇచ్చిన నినాదం. ఎన్టీఆర్ రూ.2లకే కిలో బియ్యం ప్రవేశపెట్టారు. అదిప్పుడు దేశం మొత్తం అమలైంది. పేదలకు పింఛను రూ.30లతో ప్రారంభించారు. రైతులను ఆదుకునేందుకు రూ.50లకే హార్స్‌పవర్ విద్యుత్ అందించాం. పేదలు ఉండాల్సింది గుడిసెల్లో కాదు, పక్కా ఇళ్లలోనని ఆలోచించి ఇళ్లు కట్టించారు. సగం ధరకే జనతా వస్త్రాల పంపిణీ చేశారు' అని సీఎం చంద్రబాబు అన్నారు. 162 రోజుల కూటమి పాలనపై సీఎం చంద్రబాబు శాసనసభలో ప్రసంగించారు.

### సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ఎన్డీయే విధానం

కూటమి పాలన ప్రారంభమై 162 రోజులైందని, గాడి తప్పిన వ్యవస్థలను గాడిన పెట్టామని ముఖ్య మంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అప్పులు లేవని బయట ఇష్టానుసారం ప్రచారం చేశారని, రూ.10 లక్షలకోట్ల అప్పులను సాక్ష్యాలతో చూపించామన్నారు. సంతృప్తి, సంతోషం, భద్రత కల్పించే విధానాలను తమ ప్రభుత్వం తీసు కొచ్చిందని, 2014లో రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో పాలన ప్రారంభించినా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. ఎస్సీ,ఎస్టీలకు 27సంక్షేమ పథకాలు, ముస్లిం లకు 10 పథకాలతో పాటు బీసీలకు ఆదరణవంటి పథకాలతో ముందుకెళ్లామని, 127సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన విషయాన్ని చంద్రబాబు ప్రస్తావించారు. ఎన్టీఆర్ బేబీ కిట్, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌తోపాటు, మహాప్రస్థానం అంబులెన్సులను ప్రవేశపెట్టామని, గెలిచిన వెంటనే పింఛను రూ.4వేలకు పెంచి.. 64 లక్షలమందికి పింఛన్లు అందిస్తున్నామన్నారు. దివ్యాంగులకు రూ.6 వేలు, అనారోగ్యంతో బాధపడేవారికి రూ.10 వేలు, రూ.15 వేలు అందిస్తున్నామని అంటూనే.. సంపన్న రాష్ట్రాలు సైతం ఇంతలా పింఛన్లు ఇవ్వడం లేదన్నారు. పేదల కోసం ఇప్పటికే 198చోట్ల అన్న క్యాంటీన్లు ప్రారంభించినట్టు సీఎం చంద్రబాబు సభకు వివరించారు. పేదలకు, ఆకలేసేవారికి కనీసం తిండిపెట్టడం మన బాధ్యత. ఇప్పటికి 1.18 కోట్లమంది అన్నక్యాంటీన్లలో భోజనం చేశారు. అన్ని దానాలకంటే అన్నదానం పవిత్రమైంది అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### రేషన్, ఆధార్‌కార్డుంటే దీపం పథకానికి అర్హులే

'ఆడబిడ్డలకు దీపం పథకం కింద సమైక్య రాష్ట్రంలో ఉచిత గ్యాస్ అందించాం. నా తల్లిపడిన కష్టాలు చూసిన వ్యక్తిగా గ్యాస్ పథకం పెట్టాను. ఆడబిడ్డలు తెచ్చుకున్న కట్టెలు వర్షాకాలంలో తడిచి మండక వారు పడే కష్టం అంతాఇంతా కాదు. నాడు వాజ్‌పేయ్‌ను ఒప్పించి వంటగ్యాస్ అందించాం. ఇప్పుడు దీపం-2 పథకాన్ని అమలు చేశాం. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. పథకం విధానాలు తెలియక కొందరు ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. ఇవ్వడానికి ఇది క్యాష్ కాదు, గ్యాస్. పథకం ప్రారంభించాక ఇప్పటి వరకు 42.40 లక్షలమంది గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకున్నారు. రేషన్ కార్డు, ఆధార్‌కార్డు ఎవరికున్నా అర్హులే అవుతారు. సిలిండర్ బుక్ చేసుకున్న 48 గంటల్లోనే డబ్బులు అకౌంట్లో జమవుతాయి' అని చంద్రబాబు వివరించారు.

### వాట్సాప్‌లో మెసేజ్ పెట్టగానే ధాన్యం కొనుగోలు

'వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలుకు శ్రీకారం చుట్టాం. వాట్సాప్‌లో ఒక్క మెసేజ్ పెడితే రైతుల వద్దకు వచ్చి ధాన్యం కొనుగోలు చేస్తారు. గృహ నిర్మాణానికి గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం అందిస్తాం. పేదలకు సంక్షేమాన్ని అమలు చేయడంతోపాటు అభివృద్ధి చేయడం మా ప్రభుత్వ విధానం. అభివృద్ధి చేసి ఆదాయం పెంచి పేదలకు పథకాలు అమలు చేస్తాం. అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు గ్రాంటు ఇచ్చేందుకు కేంద్రం ముందుకొచ్చింది. డిసెంబర్ నుంచి రాజధాని పనులు ప్రారంభమవుతాయి. పోలవరానికి రూ.12,127 కోట్లు కేంద్రం మంజూరు చేసింది. ప్రాజెక్టు నిర్మాణం 45.72 మీటర్ల ఎత్తులోనే ఉంటుంది' అని చంద్రబాబు సభకు వివరించారు.

### ప్రతి ఇంటికి కుళాయి నీళ్లు

కేంద్రం ఇచ్చిన నిధులను కూడా గత ప్రభుత్వం దారి మళ్లించిందని సీఎం చంద్రబాబు వైసీపీని ఎండగట్టారు. రూ.4,500 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి సెంట్రల్లీ స్పాన్సర్ పథకాలకు నిధులు తెచ్చామని, జల్ జీవన్ మిషన్ పథకం కింద కుళాయి ద్వారా మంచినీళ్లు అందిస్తామన్నారు. 'పంచాయతీలకు రూ.990 కోట్లు విడుదల చేశాం. నరేగాలో ఎక్కడ పనిచేశారో గత ఐదేళ్లు చూశ్లేదు. ఆడిట్ చేయలేదు. మంచి పథకాన్ని భ్రష్టు పట్టించారు. నరేగా నిధులు ఉపయోగించుకుని గతంలో 25వేల కి.మీ సీసీ రోడ్లు వేశాం. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకే రోజున గ్రామ సభలుపెట్టి రూ.4,500 కోట్లతో 30 వేల పనులకు ఆమోదం తెలిపాం' అని చంద్రబాబు వివరించారు. 'రాష్ట్రంలో ఏ రోడ్లు చూసినా భయంగా ఉంది. రోడ్లు మన నాగరికతకు చిహ్నం. గ్రామాల్లో రైతులు పండించే పంటలు మార్కెట్‌కు తీసుకెళ్లాలన్నా రోడ్లు కావాలి. ఉన్న రోడ్లను చూసి గ్రామాల్లో ఉండాలంటే ప్రజలకు విరక్తి కలిగింది. అందుకే గుంతలు పూడ్చేందుకు రూ.860 కోట్లు కేటాయించి పనులు చేపట్టాం. రూ.75 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. మరో రూ.30 వేల కోట్ల పనులు రానున్నాయి. రూ.72 వేల కోట్ల విలువైన రైల్వే పనులు రాష్ట్రంలో జరుగుతున్నాయి' అని ఐదు నెలల పాలనాకాలంలో సాధించిన విజయాలను సీఎం చంద్రబాబు వివరించారు.

### ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చేవారికి మరింత ప్రోత్సాహకాలు

'మా హయాంలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు మరమ్మతులు చేయించడం, తర్వాత వచ్చిన ప్రభుత్వాలు భ్రష్టు పట్టించడం జరుగుతోంది. ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేయించకపోవడంతో 4 లక్షల ఎకరాలకు నీరు అందలేదు. వీటిని కూడా సరిదిద్దుతున్నాం. జాబ్ ఫస్ట్ విధానంతో కూటమి ప్రభుత్వం నడుస్తోంది. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టాం. త్వరలోనే రాతపరీక్షలు పూర్తి చేసి నియామకాలు చేపడతాం. 25 కొత్త పాలసీలు తెచ్చాం. టూరిజం పాలసీని కూడా తెస్తాం. రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ల ద్వారా 2.5 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. ఈ రంగంలో రూ.3.75 లక్షల కోట్లతో 3,73,539 మందికి ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. ఉద్యోగాలు ఎక్కువ ఇచ్చేవారికి ప్రోత్సాహకాలు కూడా అందిస్తా'మని చంద్రబాబు తమ ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాన్ని వివరించారు.

### వాట్సాప్ ద్వారా 150 సేవలు అందుబాటులోకి

టెక్నాలజీ అందిపుచ్చుకుని వాట్సాప్ గవర్నెన్స్ విధానం తీసుకురానున్నట్టు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తద్వారా అన్ని సేవలు వాట్సాప్ ద్వారా అందిస్తామన్నారు. దేవాదాయ శాఖలో 56, ఎనర్జీలో 39, ఆర్టీసీలో 9, ఆర్టీఏలో 4, గ్రీవెన్స్‌లో 6, రెవెన్యూలో 16, మున్సిపల్ శాఖలో 28 సర్వీసులతో దాదాపు 150 సర్వీసులను వాట్సాప్ ద్వారా అందిస్తామన్నారు. స్థానికత, బర్త్, డెత్, ఆదాయం, అడంగల్, స్టడీ సర్టిఫికేట్ల కోసం ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగి అవస్థలు పడుతున్నారని, వాటిని ఆన్‌లైన్ ద్వారా పరిష్కరించి అధికారుల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా చేస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

# దీపం 2 సూపర్ హిట్

- ఉచిత సిలిండర్లతో పేదలకు ఆర్థిక వెసులుబాటు
- ఇప్పటివరకు బుక్ చేసుకుంది 42.43 లక్షల మంది
- వారికి ప్రభుత్వం విడుదల చేసిన నగదు రూ.229 కోట్లు
- నవంబరు 18 నాటికి 33.44 లక్షల సిలిండర్ల డెలివరీ
- మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.182 కోట్ల సబ్సిడీ జమ
- పథకంపై మహిళల్లో రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ
- వంట గ్యాస్ భారాన్ని తగ్గించిన చంద్రన్నపై ప్రశంసలు
- సూపర్‌సిక్స్ హామీ అమలుచేసి మాటనిలుపుకున్న ప్రభుత్వం

అమరావతి(చైతన్యరథం): సూపర్ సిక్స్ హామీల్లో మొదటిదైన ఉచితగ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట నిలుపుకున్నారు. ఈ నెల 1న శ్రీకాకుళం జిల్లాలో దీపం 2 పథకాన్ని ప్రారంభించి నిధులు కేటాయించారు. ఈ పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మహిళలకు వంట గ్యాస్ భారాన్ని తొలగించి వెలుగులు నింపారు. ఈ పథకంపై మహిళల్లో రోజు రోజుకూ ఆదరణ పెరుగుతోందనే దానికి అత్యధిక సంఖ్యలో జరుగుతున్న బుకింగ్స్ నిదర్శనం.




### నవంబరు 18 నాటికి 33.44 లక్షల సిలిండర్ల డెలివరీ

దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లకు నవంబర్ 18 నాటికి 42,43,234 మంది బుక్ చేసుకోగా 33,44,320 మందికి గ్యాస్ డెలివరీ అయింది. 28,86,123 మంది లబ్ధిదారులకు సబ్సిడీ రూ.229.61 కోట్లు విడుదల చేసింది. 22,96,465 మంది ఖాతాల్లో రూ.182.59 కోట్లు జమ అయింది. ఇది ప్రభుత్వం విడుదల చేసిన మొత్తంలో 79.52శాతంగా ఉంది. సాంకేతిక కారణాలతో 2,758 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.21.78 లక్షలు మాత్రమే జమకాలేదు. దీపం-2 పథకంపై మహిళల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతుందనేందుకు ఈ లెక్కలే నిదర్శనం.

### పేదలకు తొలగనున్న వంట గ్యాస్ భారం

వంట గ్యాస్ భారంతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి వినియోగదారులకు దీపం 2 పథకం ద్వారా వెసులుబాటు కలగనుంది. ఈ పథకం కింద ఏడాదికి మూడు విడతల్లో మూడు సిలిండర్లను ఉచితంగా అందజేయనుండటంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఓ సిలిండర్‌ను అందజేయనుంది. పథకానికి బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయించారు. బుక్ చేసుకుని సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లోగా అర్హులైన వారి ఖాతాల్లో డబ్బు జమ అవుతుంది. పథకానికి రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతిఒక్కరూ అర్హులుగా ప్రకటించింది.

### ఏడాదికి ప్రభుత్వంపై రూ.2,694 కోట్ల భారం


పథకం కింద మూడు ఉచిత సిలిండర్లకు ఏడాదికి రూ.2,694 కోట్లు, ఐదేళ్లకు రూ.13,423 కోట్లు ప్రభుత్వంపై భారం పడనుంది. ఆర్థిక కష్టాలున్నా ఇచ్చిన హామీని అమలుచేస్తూ చంద్రబాబు మాట నిలబెట్టుకుని పథకం అమలుకు శ్రీకారం చుట్టారు.ఏడాదికి మూడువిడతల్లో మూడు సిలిండర్లను అర్హులైన వినియోగదారులకు అందించనుంది. మొదటి విడతకు సంబంధించి రూ.894 కోట్ల చెక్కును ఇప్పటికే పెట్రోలియం సంస్థలకు అందజేశారు.

### ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్

# అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం


సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని.

## విజనరీ లీడర్ మన చంద్రన్న




## చంద్రన్న బీమా - పేదల పెన్నిధి చంద్రన్న

1. 2.20 కోట్ల మందికి 2014-19 మధ్య అసంఘటిత కార్మికులకు బీమా కల్పించారు చంద్రన్న.
2. ప్రమాద బీమా రూ.5 లక్షలు, సహజ మరణానికి రూ.2 లక్షలు ఇచ్చి ఆదుకున్నారు.
3. జగన్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసింది.
4. 2024 జూన్ నుండి ఈ పథకాన్ని పునరుద్ధరించి రూ.10 లక్షలకు ప్రమాద బీమాని పెంచి ప్రజలకు అండగా నిలిచారు మన చంద్రన్న



చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# అబద్ధాల పిల్లిమొగ్గలు!

పల్లానికే నీరు ప్రవహిస్తుందన్నది ఎంత నిజమో.. పోలవరానికి చంద్రబాబు ప్రాణం పోశారన్నది అంతే నిజం. చారిత్రక వాస్తవాలను వక్రీకరించేందుకు జగన్ ప్రయోగిస్తున్న అబద్ధాల కుతంత్రం ఏమాత్రం ఎన్నతగింది కాదు. తాను చేసిన తప్పులను ఎదుటివాళ్లకు అంటగట్టే పైశాచిక రాజకీయాన్ని జగన్ ఇప్పటికీ వీడకపోవడం -చరిత్రనుంచి తన ఉనికిని తానే చెరిపేసుకునే ప్రయత్నమే!

రాజకీయాల కోసం రాష్ట్రం పరువునే తాకట్టుపెట్టిన ముఖ్యమంత్రిగా చరిత్రపుటలకెక్కిన ఘనుడు జగన్‌రెడ్డి. మాటిచ్చి మడమ తిప్పడమే నైజమైన వ్యక్తి.. అకస్మాత్తుగా పతివ్రతా కబుర్లు చెప్తుంటే -అతను చెప్పిన పచ్చి అబద్ధాలే సిగ్గుతో తలలు వేలాడేస్తున్నాయి. తప్పు చేయనివాడే అయితే.. తన నిజాయితీని శాసనసభ సాక్షిగా ప్రజలకు ఏకరవు పెట్టుకోవాల్సిన జగన్.. తాడేపల్లి మూరుకింద పిల్లికూతలు కూయడం -రాష్ట్ర ప్రజానీకం అర్థం చేసుకోనిదేం కాదు. ఏపీ అభివృద్ధిమీద ఏమాత్రం చిత్తశుద్ధివున్నా.. సభలోకి అడుగుపెట్టి అభియోగాలను నివృత్తి చేసుకోవాల్సింది జగన్‌రెడ్డే. అది చేయకుండా.. కేంద్ర ప్రభుత్వం, నిపుణుల కమిటీలు ఇచ్చిన రిపోర్టుల్లోనే.. మునుపటి ప్రభుత్వ తప్పిదాలవల్లే పోలవరానికి అనర్థాలు జరిగాయన్నది సుస్పష్టమంటూ మీడియాముందు పిచ్చికూతలు కూయడం జగన్ స్థాయికి తగినదైతే కాదు. రాష్ట్రానికి వరప్రదాయిని పోలవరాన్ని భ్రష్టుపట్టించిందెవరు? అన్న జనరల్ నాలెడ్జ్ ప్రశ్నకు పసిపిల్లాడు కూడా ఠక్కున చెప్పే జవాబు జగన్ అని. పోలవరానికి రాత్రైన కూలీలా అహరహం పరితపించిన సీఎం చంద్రబాబుపై అబద్ధాల బురద జల్లే ప్రయత్నం చేయడం జగన్ దిగజారుడు రాజకీయానికి పరాకాష్ట. ఏపీ బహుళార్థ ప్రాజెక్టుపై కనీస అవగాహన కూడా లేని జగన్.. స్పిల్‌వే, కాఫర్‌డ్యామ్, డయాఫ్రమ్ వాల్ అంటూ.. ప్రాజెక్టు మెకానిజంపై మీడియా ముందు పాఠం పెట్టడం విశ్వసించతగ్గదైతే కాదు. రాష్ట్ర భౌతిక, ఆర్థిక, సామాజిక స్వరూపాన్నే మార్చగల ప్రాజెక్టు కోసం -గత ఐదేళ్ల పాలనా కాలంలో జగన్ కేంద్రంనుంచి పైసా సాధించింది లేదు, ప్రాజెక్టు స్థితిగతులపై ఏనాడూ చర్చించింది లేదు. ఆలస్యమయ్యే కొద్దీ ప్రాజెక్టు వ్యయం పెరుగుతుందని ఏపీ మొత్తం గగ్గోలుపెట్టినా.. కేవలం రాజకీయ పగతో పనుల్లో అలసత్వం చూపించిన అసమర్థ పాలకుడు జగన్‌రెడ్డి. ఇప్పుడు ప్రాజెక్టుపై నంగి కబుర్లు చెప్పినంత మాత్రాన ప్రజలు విశ్వసిస్తారనుకోవడం అత్యాశే. ప్రాజెక్టు కోసం ఇళ్లు, భూములు సహా సర్వం త్యాగం చేసిన నిర్వాసితుల్నే ఏనాడూ పట్టించుకోని జగన్.. పోలవరంలో తన వైఫల్యమేమీ లేదని బొంకడం సిగ్గుచేటు!

అబద్ధాలనే నిజాలుగా నమ్మించే ప్రయత్నానికి ఒడిగట్టడం జగన్‌రెడ్డికి ఇదే మొదలు కాదు. 'ఒక్కఛాన్స్' అంటూ గద్దెనెక్కడానికి ప్రజలకు చెప్పిన అబద్ధాల నుంచి.. విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని నిర్వీర్యం చేసి గద్దె దిగేవరకూ -జగన్ రాజకీయమంతా అబద్ధాల వంచనే సాగింది. పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగానే కనిపించినట్టు -ప్రగతికాముక కూటమి పాలన జగన్ కళ్లకు అబద్ధంగానే కనిపిస్తోంది. అందుకే -ఐదు నెలల కాలంలోనే ఐదేళ్ల పాలనను రుచిచూపించిన చంద్రబాబు 4.0 ప్రభుత్వ సత్తాను జీర్ణించుకోలేకపోతున్నాడు జగన్. కొత్త ప్రభుత్వం వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టక ముందు వరకూ కింది మాట మాట్లాడిన జగన్.. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమర్థ బడ్జెట్ చూసి.. పైమాట మాట్లాడుతున్నాడు. హామీలు ఎగ్గొట్టడానికే చంద్రబాబు అబద్ధాలకు రెక్కలు కట్టారంటూ వేలబారు వ్యాఖ్యలు చేశాడు. ఒక్కోక్కటిగా అమలవుతున్న హామీలను కానలేకపోతున్నాడు. బాబు హయాంలోకన్నా తన హయాంలోనే తలసరి ఆదాయం పెరిగిందని, జాతీయ సగటుకన్నా ఏపీ సగటు వృద్ధి తన హయాంలోనే ఎక్కువంటూ -చిత్తభ్రమ మాటలకు చిరునామా పట్టడం జగన్‌కే చెల్లింది.

ఏ నాయకునికైనా ప్రజలలో విశ్వసనీయత ముఖ్యం. 'రివర్స్ టెండరింగ్' పాలనతో విశ్వసనీయతకు తూట్లు పొడుచుకున్నది జగనే. జనంలో విశ్వసనీయత కోల్పోవడమే -జగన్ కొత్త విన్యాసాలకు కారణమవుతుంది. దేశంలో అత్యంత సంపన్నవంతమైన మాజీ సీఎంగానూ గణుతికెక్కిన జగన్ -ఆర్థిక ఎదుగుదల పునాదులు తవ్వితే బయటపడేవి చారిత్రక మోసాలే. జగన్‌పై సీబీఐ చార్జిషీట్లు 11. ఏడు ఈడీ కేసుల్లో నిందితుడు. మనీ లాండరింగ్, నేరపూరిత కుట్ర, మోసాలు, లంచాలవంటి హేయమైన అభియోగాలను భుజకీర్తులు చేసుకుని -విశ్వసనీయతపై సుద్దులు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించడమే. ఐదేళ్ల కాలంలో వేల కోట్ల ఆస్తుల సామ్రాజ్య స్థాపన ఎలా చేపట్టగలిగారన్న ప్రశ్నలోనే -జగన్ విశ్వసనీయత దాగివుంది. క్విడ్- ప్రోకోతో ఆర్థిక ఉగ్రవాదానికి తెరలేపిన నేరస్తుడి నోటివెంట 'విశ్వసనీయత' సుద్దులు వినాల్సి రావడం రాష్ట్రం చేసుకున్న దురదృష్టం. ప్రభుత్వాన్ని ప్రశ్నించే ముందు.. జగన్ తనను తాను ప్రశ్నించుకోవాలి. ప్రశ్నించే అర్హత ఉందో లేదో తనను తాను సమీక్షించుకోవాలి!

## మాటకు మాట



**ఎన్ని కేసులైనా పెట్టుకోండి.**
**వడ్డీతో సహా చెల్లిస్తా: మాజీ మంత్రి అనిల్ కుమార్**



కామన్‌మేన్: అసలకు ఠికానా లేదుగానీ, వడ్డీ ఊసులెందుకులే బాసూ.. మొరిగే శునకాలు కరవవన్న సామెత మర్చిపోతే ఎలా?

**అనిల్: వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తాం. వైఎస్సార్సీపీకి పూర్వ వైభవం తెస్తాం.**

కామన్‌మేన్: జగన్‌వల్లే కాలేదు, నీవల్లేమౌతుంది గురూ. అతిగా ఆశపడే మగాడు బాగుపడిన దాఖలా చరిత్రలో లేదని రజనీకాంత్ చెప్పాడు.. సినిమా చూళ్లేదులావుంది!

**అనిల్: నేను పార్టీ మారుతున్నానంటూ కొన్ని చానల్స్ తప్పుడు ప్రచారం చేస్తున్నాయి.**

కామన్‌మేన్: నిప్పులేనిదే పొగొస్తుందా? పార్టీ మారనని అంత గట్టిగా చెప్తున్నావంటే.. ఆ మాట వెనుక మర్మమేదో ఉన్నట్టే లెక్క.

**అనిల్: త్వరలోనే జిల్లా రాజకీయాల్లో యాక్టివ్ అవుతాను.. నాన్ స్టాప్ కార్యక్రమాలు చేస్తాను.**

కామన్‌మేన్: అంటే, ఇప్పుడు లేనని భలే తెలివిగా చెప్పావు అనీలూ...! ఓకే, ఈసారికి అలాగే కానిచ్చేద్దాం.

# ఏపీకి దిశ దశ.. కూటమే

**విభజనతో రాష్ట్రం నష్టపోయింది. గత పాలకుల నిర్వాకంతో బ్రాండ్ పోయింది. సమస్యలు చుట్టుముట్టాయి. ఆర్థిక వ్యవస్థ, అధికార యంత్రాంగం నిర్వీర్యమైంది. కానీ దృఢ సంకల్పంతో ముందుకెళ్తూ రాష్ట్రానికి దశదిశ చూపించడానికి కూటమి నడుంగట్టిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాసన సభలో స్పష్టం చేశారు. ఎన్డీయే పాలన మొదలై 150 రోజులు దాటిన సందర్భంలో.. సాధించిన విజయాలను శాసన సభ సాక్షిగా విశ్లేషించారు. ముఖ్యమంత్రి ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే...**



ఏపీకి సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఎన్నికలు, ప్రజా తీర్పులు కొత్తకాదు. కానీ మొన్నటి ఎన్నికల్లో ప్రజల్లో వచ్చిన చైతన్యం.. ఐదేళ్ల విధ్వంస పాలన సాగించిన వైసీపీపై తిరుగుబాటుగా అభివర్ణించక తప్పదు. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించినప్పుడు ఎంతటి సునామీ సృష్టించిందో.. మొన్నటి ఎన్నికలలోనూ కూటమి అంతే ప్రభంజనం సృష్టించింది. ప్రజలు నమ్మకంతో, బాధ్యతతో రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే గట్టి సంకల్పంతో తీర్పునిచ్చారు. ప్రజల నమ్మకాన్ని మనం నిలబెట్టుకోవాలి. వారి అంచనాలు అందుకునేలా పని చేయాల్సిన బృహత్తర బాధ్యత మనపై ఉంది. ఏపీ చరిత్రలో ఏ నేతకూ దక్కని గౌరవం నాకు దక్కింది. సమైక్య రాష్ట్రంలో తొమ్మిదేళ్లు సీఎంగా, పదేళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేశాను. నవ్యాంధ్రలో ఐదేళ్లు ప్రతిపక్ష నేతగా, ఇప్పుడు రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాను. ప్రజా సంక్షేమం, వారి బిడ్డల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న నన్ను 4 దశాబ్దాలుగా ఆదరించారు, ఆదరిస్తున్నారు. 1978లో ఎమ్మెల్యే అయ్యాను. అప్పటినుండే ప్రజల కోసం పని చేయడం, అనునిత్యం అధ్యయనంతో నిత్య విద్యార్థిగా నేర్చుకుని ప్రజలకు న్యాయం చేయాలని ముందుకొచ్చాను. 46 ఏళ్లుగా ఎన్నో పదవులు, కష్టాలు చూశాను. అవమానాలు ఎదుర్కొన్నాను. 24 క్లైమోర్స్‌తో దాడి చేస్తే వెంకటేశ్వరస్వామి పునర్జన్మనిచ్చారు. ఇదే సభలో నాపై దారుణంగా మాట్లాడి, నా కుటుంబ సభ్యులను అవమాన పర్చినపుడు చెప్పలేని బాధ, ఆవేదన కలిగాయి. నాపై అక్రమంగా కేసులు నమోదు చేసి జైలుకు పంపారు. నేను ఏ తప్పూ చేయలేదు, చేయను కూడా. అనుక్షణం ప్రజల కోసమే పనిచేస్తా. ఇబ్బందులు పెట్టినప్పుడు మరింత మనోధైర్యం పెంచుకుని ఏంచేస్తే ప్రజల రుణం తీర్చుకుంటానో ఆలోచిస్తా. 53 రోజులు నన్ను జైల్లో పెడితే.. 80 దేశాల్లో తెలుగువారు నా కోసం పోరాటాలు చేయడం జీవితంలో మరచిపోలేని ఘట్టం.

**కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రానికి దశ దిశ**

విభజనతో రాష్ట్రం చాలా నష్టపోయింది. గత పాలకుల నిర్వాకంతో బ్రాండ్ పోయింది. ఒక్కసారిగా రాష్ట్రాన్ని సమస్యలు చుట్టుముట్టాయి. ఆర్థిక వ్యవస్థ, అధికార యంత్రాంగం నిర్వీర్యమైపోయింది. కానీ దృఢ సంకల్పంతో రాజీపడకుండా ముందుకెళ్తూ రాష్ట్రానికి దశ దిశ చూపించే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుడుతుంది. పొట్టి శ్రీరాములు ఆత్మబలిదానం రోజున రాష్ట్రంలో పెద్దఎత్తున నివాళులర్పించాం. ఎంతోమంది అన్నార్తుల ఆకలి తీర్చిన డొక్కా సీతమ్మ పేరును మధ్యాహ్న భోజన పథకానికి పెట్టాం. సోషల్ మీడియా సైకోలను, గంజాయి ముఠాను అరికట్టడంలో ఎక్కడా రాజీ పడటం లేదు, రాజీపడం కూడా. ఏ ఆడబిడ్డను అవమానపరిచినా వారికి అదే చివరి రోజు.

**నాకు అధికారం... సీఎం పదవి కొత్తకాదు**

నాలుగోసారి మళ్లీ ముఖ్యమంత్రినయ్యాను. అవినీతి, కులం, మతం, వర్గం, డబ్బు ప్రభావితం చేస్తున్న ఈ రోజుల్లో.. నాపై నమ్మకం పెట్టుకుని ప్రజలు గెలిపించారు. అధికారం నాకు కొత్త కాదు. ముఖ్యమంత్రి కుర్చీ కొత్తకాదు. దేశ రాజకీయాలూ నాకు కొత్తకాదు. గత ఐదేళ్ల విధ్వంస పాలనతో ఎప్పుడూలేని పరిస్థితులు చూస్తున్నాము. కానీ మనకంటే ప్రజలు ఎక్కువ ఆలోచించి తీర్పునిచ్చారు. విధ్వంసమైన వ్యవస్థ, గాడితప్పిన యంత్రాంగం, గత ప్రభుత్వ అప్పులు, తప్పులు, పాపాలు, నేరాలు మా ప్రభుత్వానికి సవాల్‌గా మారాయి. సీఎంగా బాధ్యతలు చేపట్టిన సమయంలో రాష్ట్రాన్ని బాగు చేయగలనన్న నమ్మకం మీకుందా? అని అడిగారు. నేను భయపడను... ప్రజల కోసం పని చేస్తానని చెప్పా. ఇటువంటి కీలక సమయంలో 21మంది ఎన్డీయే ఎంపీలు రాష్ట్రంలో గెలిచారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని కాపాడేందుకు మన ఎంపీల సంఖ్య ఉపయోగపడింది. రాష్ట్రం కోసం ఇటుకా ఇటుకా పేర్చుతున్నాం. రాత్రికిరాత్రే అద్భుతాలు జరగవు.

> ఆడబిడ్డల జోలికొస్తే తడాఖా చూపిస్తా. గత ప్రభుత్వ హయాంలో శాంతి భద్రతలను గాలికొదిలేశారు. ప్రతిపక్ష నేతలను అణగదొక్కడానికి పోలీసు వ్యవస్థను ప్రయోగించారు. రాష్ట్రంలోకి గంజాయి, డ్రగ్స్‌ను ప్రవేశపెట్టి యువత జీవితాలను నాశనం చేశారు. శాసన సభనుంచే వార్నింగ్ ఇస్తున్నా. ఆడబిడ్డల జోలికి వచ్చేవారికి ఏంచేయాలో చేసి చూపిస్తాం. ఈనెలలోనే డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ర్యాలీ చేపడతాం. ఎవరైనా సమాజానికి సవాల్‌గా మారితే తాటతీస్తా.

**ఆడబిడ్డల జోలికొస్తే తడాఖా చూపిస్తా**

గత ప్రభుత్వ హయాంలో శాంతి భద్రతలను గాలికొదిలేశారు. ప్రతిపక్ష నేతలను అణగదొక్కడానికి పోలీసు వ్యవస్థను ప్రయోగించారు. రాష్ట్రంలోకి గంజాయి, డ్రగ్స్‌ను ప్రవేశపెట్టి యువత జీవితాలను నాశనం చేశారు. శాసన సభనుంచే వార్నింగ్ ఇస్తున్నా. ఆడబిడ్డల జోలికి వచ్చేవారికి ఏంచేయాలో చేసి చూపిస్తాం. ఈనెలలోనే డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ర్యాలీ చేపడతాం. విద్యార్థుల్లో కూడా చైతన్యం తీసుకొస్తాం. ఎవరైనా సమాజానికి సవాల్‌గా మారితే తాటతీస్తా. ఫింగర్ ప్రింట్ వ్యవస్థకు గతంలో పోలీస్ శాఖకు నిధులు ఇవ్వలేదు. పోలీస్ శాఖను బలోపేతం చేసి శాంతి భద్రతలకు ప్రాధాన్యం ఇస్తాం. సుపరిపాలనకు నాంది పలికాం. అభివృద్ధి, సంక్షేమం సజావుగా ఉండాలంటే గుడ్ గవర్నెన్స్ ఉండాలి.

**యాంటీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టుతో..**

భూముల దోపిడీ కోసం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. యాంటీ ల్యాండ్ గ్రాబింగ్ చట్టం తెస్తాం. భూముల జోలికి ఎవరూ రాకుండా చేస్తాం. సమగ్ర సర్వే అని పొలాల సరిహద్దులు మార్చేశారు. మద్యంలోనూ దోపిడీకి పాల్పడ్డారు. రకరకాల పేర్లతో ఇష్టమొచ్చిన బ్రాండ్లు తెచ్చారు. అందుకే మద్యం విధానంలో పారదర్శకత తెచ్చాం. లాటరీ విధానంలో షాపులు కేటాయించాం. బెల్టు షాపులు తెరిస్తే బెల్టు తీస్తాం. షాపు లైసెన్సులు రద్దు చేస్తాం. నియోజకవర్గంలో బెల్టు షాపులు లేకుండా చూసుకునే బాధ్యత ఎమ్మెల్యేలు తీసుకోవాలి. సీనరేజ్, జీఎస్టీ లేకుండా ఉచిత ఇసుకను అందిస్తున్నాం. గత ప్రభుత్వం దాచిన అన్ని జీవోలు ఆన్‌లైన్‌లో పెట్టాం.

**మత్స్యకారుల పొట్టగొట్టే జీవో రద్దు చేశాం**

చెత్తపై పన్ను వేసికూడా.. రాష్ట్రంలో చెత్తను తొలగించకుండా 83 లక్షల మెట్రిక్ టన్నులు పోగుపెట్టారు. వైసీపీ అసమర్థ పాలనకు అదొక నిలువెత్తు సాక్ష్యం. రాష్ట్రంలో వైసీపీ పాలకులు వేసిపోయిన చెత్తను క్లీన్ చేసే బాధ్యత మేమే తీసుకున్నాం. 217 జీవో తెచ్చి మత్స్యకారులు పొట్టగొట్టింది వైసీపీ ప్రభుత్వం. ఆ జీవోను రద్దు చేసి మత్స్యకారులకు అండగా నిలబడ్డాం. స్వర్ణకారుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాం. ఇంకా చేతి, కుల వృత్తులవారిని గుర్తించాల్సిన అవసరం ఉంది. అర్చకుల జీతాలను రూ.10 వేలనుండి రూ.15 వేలకు పెంచాం. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణుల వేతనాలు రూ.15 వేలనుండి రూ.25 వేలకు పెంచాం. ధూప దీప నైవేద్యాలకు రూ.10 వేలకు పెంచాం. చేనేతలకు జీఎస్టీ ఎత్తేశాం.

**క్షేత్రస్థాయిలో ప్రజలతో ముఖాముఖి**

ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేసి మ్యానుఫ్యాక్చరింగ్, శిక్షణ విభాగాల్లో దేశానికే ఆదర్శంగా నిలుపుతాం. ఇప్పటికే డ్రోన్ పాలసీని ప్రవేశపెట్టాం. రైతులకు గిట్టుబాటు ధర వస్తుందా? లేదా? అన్నదానిపై నిత్యం సమీక్ష చేస్తున్నాం. కొందరు పత్తి వ్యాపారులు చిన్నచిన్న కారణాలు చూపి తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది. రైతులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా కమిటీ వేశాం. స్వర్ణాంధ్రప్రదేశ్-2047 విజన్ డాక్యుమెంట్ కూడా రూపకల్పన చేస్తున్నాం. త్వరలోనే క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం చేపడతాను. ■

చైతన్యరథం

## విద్యాశాఖ మాజీ ఆర్జేడీ రాఘవరెడ్డి

# దురాగతాలపై చర్యలు



- ఇప్పటికే ప్రాథమిక విచారణలో అక్రమాల నిర్ధారణ
- 45 రోజుల్లో దర్యాప్తు పూర్తిచేసి క్రమశిక్షణా చర్యలు
- శాసనమండలిలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్

అమరావతి(చైతన్యరథం): కడప విద్యా శాఖ మాజీ ఆర్జేడీ రాఘవరెడ్డి దురాగతాలపై 45 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేసి తగిన చర్యలు తీసుకుంటామని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. రాఘవరెడ్డిపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, దువ్వారపు రామారావు, బి.తిరుమల నాయుడు అడిగిన ప్రశ్నలకు శాసన మండలిలో మంత్రి సమాధానం ఇచ్చారు. కడప విద్యాశాఖ మాజీ ఆర్జేడీ రాఘవరెడ్డి అక్రమాలపై ప్రభుత్వానికి పలు ఫిర్యాదులు అందాయి.. ఇప్పటికే ప్రాథమిక విచారణలో పలు అక్రమాలు నిర్ధారణ అయ్యాయి.. 45 రోజుల్లో దర్యాప్తు పూర్తిచేసి తప్పనిసరిగా క్రమ శిక్షణా చర్యలు తీసుకుంటామని వివరించారు. అంతకుముందు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కడప ప్రాంతీయ విద్యాశాఖ డైరెక్టర్‌గా అనేక సంవత్సరాలు రాఘవరెడ్డి పని చేశారు. విద్యాశాఖలో పనిచేసే వారు సమాజానికి మంచి విద్యాబుద్ధులు, సంస్కారం నేర్పించా ల్సిందిపోయి ఆయన సంస్కార హీనంగా వ్యవహరించారన్నారు. ఉపాధ్యాయులను ఇష్టానుసారంగా దూషించేవారని, విద్యార్థుల ముందే టీచర్లను అవమానకరంగా మాట్లాడేవారన్నారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ అనుమతులు లేకుండానే పనులు చేయడం, ఇష్టానుసారంగా ఉపాధ్యాయుల అక్రమ బదిలీలకు పాల్పడ్డారు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విచారణాధికారిగా ప్రసన్న కుమార్‌ను నియమించగా రాఘవరెడ్డి చేసిన నేరాలు-ఘోరాలపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన వారిపై గూండాలతో దాడి చేయించారు. కడప చిన్న చౌక్ పోలీసుస్టేషన్‌లో కేసు కూడా నమోదు చేయడం జరిగింది..ఇలాంటి అధికారులు విద్యావ్యవస్థలో కొనసాగేందుకు అనర్హులన్నారు. విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# విద్యుత్ పాపం వైసీపీదే!

- అసమర్థ పాలనతో ప్రజలపై రూ.20 వేల కోట్ల భారం
- మిగులు విద్యుత్‌తోవున్న వ్యవస్థను నాశనం చేశారు...
- సోలార్, విండ్ విద్యుదుత్పత్తిపై దృష్టిపెట్టిందే లేదు
- విద్యుత్ కొనుగోలు సాకుతో అనుయాయులకు కోట్లు దోచిపెట్టారు
- ఐదేళ్లలో 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచింది వైసీపీనే..
- సాగుకు పగటిపూట 9 గంటల విద్యుత్ ఇవ్వడమే మా లక్ష్యం
- విద్యుత్ రంగంలో రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించాం
- శాసన మండలిలో విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి (చైతన్య రథం): 2019 వరకు మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందని, అనంతరం అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం విధ్వంసకర నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని వేల కోట్ల రూపాయిల నష్టాల్లోకి నెట్టేసిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శాసన మండలిలో బుధవారం సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ.. రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ రంగం ఎదుర్కొం టున్న సమస్యలను వివరించారు. వైసీపీ ప్రభుత్వం.. ట్రూ అప్ చార్జీలను వేసి ఈఆర్సీకి పంపి... రెండేళ్లు అలాగే ఉంచేశారన్నారు. కేవలం వ్యక్తిగత కక్షలతో ఏడెనిమిది వేల మెగావాట్ యూనిట్ల సోలార్, విండ్ విద్యుదుత్పత్తిని నిలిపి వేశారని వెల్లడించారు. రాష్ట్రంలో ఈ విధంగా విద్యుదుత్పత్తిని నిలిపి వేయడమే కాకుండా... మరోపక్క పవర్ పర్చేజ్‌ల పేరుతో వైసీపీ ప్రభుత్వ పెద్దలు వారి అనుయాయులకు వేల కోట్ల రూపాయిలు దోచిపెట్టారని మంత్రి మండి పడ్డారు. విద్యుత్‌రంగం విపత్కర పరిస్థితుల్లో ఉన్న నేపథ్యంలో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుపై ఉన్న నమ్మకంతో... విద్యుత్‌రంగంలో రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందు కొచ్చినట్లు మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

### కోర్టులనూ తప్పుదోవ పట్టించేలా..

పవర్ పర్చేజ్‌ల పేరిట ప్రజల నెత్తిన భారం వేసిన వైసీపీ ప్రభుత్వం... కోర్టులను కూడా తప్పుదోవ పట్టించేలా చర్యలు చేపట్టిందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. బీపీఎల్ ఎందుకు అమలు చేయలేదని కోర్టు ప్రశ్నించినా, కోర్టు వ్యాఖ్యలను గౌరవిస్తున్నట్టు నటిస్తూనే... లైన్లను బిజీపెట్టి ఉత్పత్తి అయ్యే పవర్‌ని కూడా తీసుకోకుండా విద్యుత్ రంగానికి నష్టం చేకూర్చారని మంత్రి వెల్లడించారు. ఇటువంటి వైసీపీ ప్రభుత్వ చర్యలతో... పెట్టుబడిదారులు రాష్ట్రానికి రావాలంటేనే భయపడే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటీపీఎస్, కృష్ణపట్నం, పోలవరంవంటి వాటి ద్వారా ఎంతో విద్యుదుత్పత్తికి అవకాశమున్నా.. గత వైసీపీ ప్రభుత్వంలోని సీఎం చర్యలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 9సార్లు విద్యుత్ చార్జీలను పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. గత సీఎం అనాలోచిన నిర్ణయాలతోనే ప్రజలపై సుమారు రూ.20 వేల కోట్లకుపైగా విద్యుత్ భారం పడిందని వాపోయారు.

### 24 గంటలూ నాణ్యమైన విద్యుత్....

రాబోయే రోజుల్లో ప్రజలపై భారం పడకుండా కూటమి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటున్నట్టు మంత్రి గొట్టిపాటి వివరించారు. ఫీడర్ లెవల్లో నష్టాలు రాకుండా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్య పథకం ద్వారా ప్రజలకు 24 గంటలు, వ్యవసాయానికి 9 గంటలు నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి అన్ని చర్యలు చేపట్టామన్నారు. డిస్కంలలో మరింత మెరుగైన పద్ధతిలో విద్యుదుత్పత్తిని చేయిస్తామన్నారు. అదేవిధంగా ఏపీ జెన్‌కో ద్వారా... రెండు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులతో 2,300 మెగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యంగా ముందుకెళుతున్నామని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో పెరిగే విద్యుత్ వినియోగానికి అనుగుణంగా... పీఎస్పీలు, సోలార్, విండ్, హైడ్రల్‌వంటి విద్యుదుత్పత్తి ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు.

### రూ.15 వేల కోట్లతో సబ్ స్టేషన్లు..

అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించడానికి రూ.15 వేల కోట్లతో 71 సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ట్రాన్స్‌మిషన్ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి గొట్టిపాటి వివరించారు. విద్యుత్ వినియోగం పెరిగినా ఇబ్బందులు లేకుండా ఇటువంటి ముందు జాగ్రత్త చర్యలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా కొత్తగా పెట్టుబడులు పెట్టేవారిని ఆహ్వానిస్తున్నామని, రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకునే అందరినీ ప్రోత్సహిస్తామని మంత్రి గొట్టిపాటి అసెంబ్లీలో సభ్యుల ప్రశ్నకు సమాధానమిచ్చారు.

# జన ఔషధికి వైసీపీ ద్రోహం

- జనరిక్ మందులపట్ల నిర్లక్ష్యం చూపించారు
- పేదల ఆరోగ్యంపట్ల చిత్తశుద్ధి లేకపోవడమే
- రాష్ట్రంలో 215 పీఎంబిజెకెలే ఉన్నాయి..
- మండలకేంద్రాల్లో పీఎంబీజేకే ఏర్పాటుకు సీఎం ఆదేశం
- శాసన సభలో వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ వెల్లడి



అమరావతి (చైతన్య రథం): ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాలు దేశవ్యాప్తంగా 13,822 ఉంటే, రాష్ట్రంలో 215 మాత్రమే ఉన్నాయని, ఇది పూర్తిగా గత ప్రభుత్వ నిర్లక్ష్యమేనని వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. జనరిక్ మందులపై గత ప్రభుత్వం దృష్టి సారించకపోవడం ప్రజారోగ్యం పట్ల వారి చిత్తశుద్ధిని స్పష్టం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జనరిక్ మందులపై బుధవారం శాసనసభలో సభ్యులడిగిన ప్రశ్నకు మంత్రి సత్యకుమార్ సమాధానమిచ్చారు. రాష్ట్రంలో ప్రత్యేకంగా 325 జనరిక్ మందుల దుకాణాలుండగా, ఇందులో ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాలు 215, అన్న సంజీవని మొదలైనవి 73, ఎన్‌జిఓలు మరియు ఇతర సంస్థలు నడుపుతున్నవి 37 ఉన్నాయన్నారు. ప్రస్తుతం 34,761 చిల్లర మందుల దుకాణాల్లో బ్రాండెడ్ మందులతోపాటు జనరిక్ మందుల్నీ విక్రయిస్తున్నారన్నారు. జనరిక్ మందుల గురించి ప్రజల్లో అవగాహన తక్కువగా ఉన్నమాట వాస్తవమేనని, ప్రయివేట్ ఆసుపత్రుల్లో డాక్టర్లు కూడా జనరిక్ మందుల్ని రాయడంలేదని మంత్రి అన్నారు. అన్ని మండల కేంద్రాల్లో ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాల్ని ప్రారంభించేలా యువతను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల నిర్ణయం తీసున్నారన్నారని మంత్రి వివరించారు. దీంతో యువతకు ఉపాధి కల్పించాలన్నది ప్రభుత్వం భావనగా వివరించారు. అన్ని ప్రభుత్వ ఆరోగ్య సంస్థల్లో వినియోగం కోసం 560 రకాల అనుమతి పొందిన అత్యవసర మందుల జాబితా ప్రకారం జనరిక్ మందుల్ని సేకరించి, సరఫరా చేస్తున్నామన్నారు. జనరిక్ మందుల దుకాణాల లైసెన్స్‌లకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ 15 రోజుల్లో లైసెన్సులు మంజూరు చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ జనరిక్ మందుల్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సమర్థవంతమైన చర్యల్ని వైద్య ఆరోగ్య శాఖ తీసుకుంటోందన్నారు. జనరిక్ మందుల నాణ్యత గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి పెద్దఎత్తున ప్రచార (ఐఇసి-ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్) కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. జన ఔషధి దుకాణాల్ని ప్రారంభించేందుకుగాను నిరుద్యోగ ఫార్మాసిస్టుల్ని ప్రోత్సహించాలని ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చామని మంత్రి పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో జనరిక్ మందుల్ని మాత్రమే రాస్తారని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బ్రాండెడ్ మందుల్ని కొనుగోలు చేయాలన్న ఆదేశాలిచ్చామని మంత్రి సత్యకుమార్ యాదవ్ సభకు వివరించారు. 17 టీచింగ్ ఆసుపత్రులతోపాటు జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో కూడా జనరిక్ మందుల దుకాణాల్ని ప్రారంభిస్తున్నామన్నారు. జనరిక్ మందుల విషయంలో ప్రజల్లో అపోహలున్నమాట వాస్తవమేనని, అయితే బ్రాండెడ్, జనరిక్ మందుల మధ్య ఎటువంటి తేడాలేదన్న విషయం ప్రజలకు అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందన్నారు.

దేశంలో 2 లక్షల 10 వేల కోట్ల రూపాయల మేర మందులు విక్రయిస్తుండగా, రాష్ట్రంలో 10 వేల కోట్ల రూపాయల మేర విక్రయాలు జరుగుతున్నాయన్నారు. ఇందులో కేవలం 7 శాతం మాత్రమే జనరిక్ మందుల విక్రయం ఉండడం దౌర్భాగ్యమని మంత్రి అన్నారు. బ్రాండెడ్ మందులతో పోలిస్తే జనరిక్ మందుల ధరలు చాలా తక్కువగా ఉంటాయని, 30 నుండి 70శాతం మేర తక్కువ ధర ఉంటాయన్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని మంత్రి వివరించారు. జనరిక్ మందుల దుకాణాల్లో కచ్చితంగా జనరిక్ మందుల్ని మాత్రమే అమ్మాలనీ, బ్రాండెడ్ మందుల్ని అమ్మేవారిపై డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డిసిఎ) ద్వారా కఠిన చర్యల్ని తీసుకుంటామని మంత్రి సభకు వివరించారు. పేదల జేబు నుండి ఖర్చు తక్కువ ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నట్టు శాసన సభకు మంత్రి సత్యకుమార్ వివరించారు.

# టిడ్కో లబ్ధిదారులను వైసీపీ దారుణంగా మోసగించింది

- టీడీపీపై కక్షతోనే గత ప్రభుత్వం వివక్షతో వ్యవహరించింది
- కాంట్రాక్టర్లకు బకాయిలు రూ.540 కోట్లు చెల్లించలేదు
- ఇళ్లకు రంగుల మార్పు పేరుతో రూ.300 కోట్లు వృథా
- 2,38,360 ఇళ్లను రద్దు చేసి లబ్ధిదారులను తొలగించింది
- వారికి ఇవ్వాల్సిన రూ.349 కోట్లు ఇవ్వకుండా హింసించింది
- బ్యాంకు రుణాలు పొందిన 40,571 మందికి ఇళ్లు కేటాయించలేదు
- రూ.5200 కోట్లు అవసరం... త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తాం
- శాసనమండలిలో టిడ్కో ఇళ్లపై మంత్రి పొంగూరు నారాయణ



అమరావతి(చైతన్యరథం): టీడీపీపై కక్షతో గత ప్రభుత్వం టిడ్కో లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేసిందని పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ మండిపడ్డారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల సమస్యలు త్వరలోనే పరిష్కరించేలా ముందు కెళుతున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో టిడ్కో ఇళ్లపై తీసుకున్న రుణాలకు సంబంధించి శాసనమండలిలో టీడీపీ ఎమ్మెల్సీలు తిరుమలనాయుడు, దువ్వారపు రామారావు అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానమిచ్చారు. గత ప్రభుత్వం వివిధ రూపాల్లో రూ.5546.48 కోట్లు రుణం తీసుకుంది.. వివిధ సంస్థల ద్వారా రూ.3175.61 కోట్లు, లబ్ధిదారుల పేరు మీద రూ.2184.86 కోట్లు, పట్టణ ప్రణాళికా విభాగంలోని ఎల్ఆర్ఎస్ నిధులు రూ.195.81 కోట్లు రుణంగా తీసుకుంది. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 7,01,480 ఇళ్లకు కేంద్రం నుంచి అనుమతి తీసుకుని 5 లక్షల ఇళ్ల నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు కూడా ఇచ్చాం.. వీటిలో 3,13,832 ఇళ్లు టీడీపీ అధికారంలో ఉన్నప్పుడే గ్రౌండ్ అయ్యాయి. గత ప్రభుత్వం కక్షపూరిత ధోరణితో మొత్తం 5 లక్షల ఇళ్లలో 2,38,360 ఇళ్లను రద్దు చేసి కేవలం 2,61,660 ఇళ్లు మాత్రమే టేకప్ చేసిందని వివరించారు.

### లబ్ధిదారులపై బ్యాంకుల ఒత్తిడితో ఇబ్బందులు

సీఎం చంద్రబాబు పేదవారికి సైతం గేటెడ్ కమ్యూనిటీ తరహా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించడంతో దేశంలోనే ఎక్కడా లేని విధంగా హైక్వాలిటీతో హై టెక్నాలజీ గత షీర్ వాల్ టెక్నాలజీతో ఇళ్ల నిర్మాణం చేపట్టాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పేదల కోసం నిర్మించే ఇళ్లకు టేక్ వుడ్‌తో ప్రధాన ద్వారం ఏర్పాటు చేశాం. కిచెన్‌లో స్టెయిన్ లెస్ స్టీల్ సింక్, అటకలు, కప్ బోర్డులు, ఏ గ్రేడ్ వర్టిఫైడ్ టైల్స్‌తో ఫ్లోరింగ్, స్టీల్ విండోస్, కమ్యూనిటీ హాల్, లిఫ్ట్, అవుట్ పోస్ట్ పోలీసుస్టేషన్ తో పాటు ఇళ్ల మధ్య పెద్ద పెద్ద రోడ్లు ఉండేలా నిర్మాణం చేపట్టాం. అయితే గత ప్రభుత్వం చిన్న చిన్న రోడ్లు ఏర్పాటు చేసింది. గత ప్రభుత్వం చేసిన పనులతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా రెండు రకాల ఇళ్లకు లబ్ధిదారులు చెల్లించే డబ్బును తగ్గిస్తున్నామని చెప్పడంతో వారికి ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలు కూడా ఇవ్వకుండా మోసం చేయడంతో ఇప్పటికీ లబ్ధిదారులు మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని మంత్రి చెప్పారు. మొత్తం 2,61,590 మందికి రూ.349 కోట్లు తిరిగి ఇవ్వాల్సి ఉందని తెలిపారు. మరో 77,606 మంది రూ.2275.24 కోట్లు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నప్పటికీ వారిలో 40,571 మందికి ఇళ్లు ఇవ్వలేదు..ఇప్పుడు బ్యాంకులు వచ్చి ఈఎంఐ చెల్లించాలని అడుగుతుండటంలో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

### రూ.5200 కోట్లు అవసరం... త్వరలోనే పరిష్కరిస్తాం

ఇలా గత ప్రభుత్వం చెప్పిన దాంట్లో ఒక్క శాతం కూడా చేయకుండా లబ్ధిదారు లను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టింది.. టీడీపీ ప్రభుత్వంలో ఎంపిక చేసిన 3,80, 000 మంది లబ్ధిదారులలో చాలామందిని తొలగించింది.. ఇలా తొలగించిన లబ్ధిదారులకు వారు చెల్లించిన డబ్బులు కూడా తిరిగి ఇవ్వకపోవడంతో ఇప్పటికీ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉందని వివరించారు. మరోవైపు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన రూ.540 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

టిడ్కో ఇళ్లకు ఒక్కో ఏరియాలో ఒక్కో కలర్ వేశాం. కానీ రంగులు మార్చడం కోసం వైసీపీ ప్రభుత్వం రూ.300 కోట్లు వృథా చేసిందని వివరించారు. అయితే టిడ్కో లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించడంతో పాటు మౌలిక వసతులు కల్పనకు రూ.5200 కోట్లు ఖర్చవుతుందని, త్వరలోనే పరిష్కరించేలా ముందుకెళుతున్నామని స్పష్టం చేశారు.

## సంపూర్ణ అభివృద్ధి దిశగా..

**150రోజుల కూటమి పాలనపై డిప్యూటీ సీఎం వ్యాఖ్య**

అమరావతి (చైతన్య రథం): ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు విస్తరించడానికి సీఎం చంద్రబాబు ముఖ్య కారణమని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రశంసించారు. 150 రోజుల కూటమి పాలనపై



శాసనసభ సమావేశాల్లో ఉప ముఖ్యమంత్రి మాట్లాడారు. 'గత పాలకులు అక్రమ కేసులతో జైలులో పెట్టి చంద్రబాబును ఇబ్బంది పెట్టారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసింది. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం వెనక్కి తీసుకెళ్లింది. వాళ్ల వరుస దోపిడీలు, అరాచకాలను చూసే ప్రజలు కూటమికి మద్దతు పలికారు. రాష్ట్ర భవిష్యత్తుపట్ల విశ్వాసాన్ని తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు. 150 రోజుల కూటమి ప్రభుత్వ పాలనతో సంతృప్తి చెందాం. ఏపీ సంపూర్ణ అభివృద్ధి దిశగా వెళ్తోందని మనస్ఫూర్తిగా విశ్వసిస్తున్నా' అని పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు.

## ఎమ్మెన్సీ మద్యం కంపెనీలను తరిమేశారు

**మంత్రి కొల్లు రవీంద్ర**

అమరావతి (చైతన్య రథం): స్వార్థ ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం మద్యం విధానాన్ని మార్చేసిందని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా ఎమ్మెన్సీ మద్యం కంపెనీలను రాష్ట్రంనుంచి తరిమేసిందన్నారు. అసెంబ్లీలో నూతన మద్యం విధానంపై చర్చలో భాగంగా మంత్రి మాట్లాడుతూ.. వైకాపా



విధానాలపై విమర్శలు గుప్పించారు "నాసిరకం మద్యం తాగి అనేకమంది అనారోగ్యం పాలయ్యారు. నాసిరకం మద్యంతో కిడ్నీ, కాలేయం సంబంధిత జబ్బులు పెరిగాయి. మద్యం తయారు చేసే 26 కొత్త కంపెనీలు తీసుకొచ్చారు. మద్యం విషయంలో వైకాపా పాలకులు వ్యవస్థీకృత దోపిడీకి పాల్పడ్డారు. ఆన్‌లైన్ పేమెంట్స్ లేకుండా వ్యవస్థను నాశనం చేశారు. పరిపాలన చేతకాక ఆఖరికి బాండ్లు కూడా తాకట్టు పెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన మద్యం విధానాన్ని తీసుకొచ్చాం. ఆరు రాష్ట్రాల్లో అధ్యయనం చేసి మద్యం పాలసీ తెచ్చాం. మేంవచ్చాక మద్యం విషయంలో పారదర్శకంగా పని చేశాం. దుకాణాల దరఖాస్తు ఫీజు కిందే రూ.1,800 కోట్లు వచ్చింది. 12 ప్రీమియం మద్యం దుకాణాలు ఏర్పాటు చేయాలని సబ్‌కమిటీ సిఫార్సు చేసింది. రూ.99కే నాణ్యమైన మద్యం ఇస్తున్నాం. పలుచోట్ల డీఅడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం" అని కొల్లు రవీంద్ర సమాధానమిచ్చారు.

## తిరుమలలో దుకాణాల లైసెన్సుల డిజిటలైజేషన్

- వాలంటీర్లను మోసం చేసింది జగనే...
- వారిని రెన్యూవల్ చేయకుండా వదిలేశారు
- జీవో ఇచ్చి ఉంటే కొనసాగించి ఉండేవాళ్లం
- అయినా మే నెల వరకు వేతనాలు చెల్లించాం
- రాష్ట్రంలో ప్రస్తుతం వాలంటీర్ల వ్యవస్థ లేదు
- మండలిలో మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



అమరావతి(చైతన్యరథం): వాలంటీర్లను రెన్యూవల్ చేయకుండా మోసం చేసింది జగనే.. ప్రస్తుతం రాష్ట్రంలో వాలంటీర్లు ఎవరూ పనిచేయట్లేదు.. 2023 ఆగస్టు నుంచి వాలంటీర్ల వ్యవస్థ ఉనికిలోలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. బుధవారం శాస నమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. వాలంటీర్ వ్యవస్థ అనేది ఉంటే కొనసాగించే వాళ్లం.. లేని వ్యవస్థను ఎలా కొనసాగిస్తాం.. పిల్లాడికి పేరు పెట్టలేదు అంటే..లేని పిల్లాడికి పేరు ఎలా పెట్టాలి అన్నట్లుగా ఉంది వాలంటీర్ వ్యవస్థ తీరు అని వ్యాఖ్యా నించారు. వాలంటీర్లకు సంబంధించి గత ప్రభుత్వం ఎటువంటి జీవోలు ఇవ్వలేదు.. వాలంటీర్ల సర్వీసులను రెన్యూవల్ చేయలేదు.. ఎన్నికల ముందు వారితో ఫేక్ రాజీనా మాలు చేయించారు.. రాష్ట్రంలో ప్రస్తుతం వాలంటీర్లు లేరు.. 2023 ఆగస్టు వరకే వారిని కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో ఇచ్చిందని తెలిపారు. 2023 సెప్టెంబరులో వాలంటీర్లను కొనసాగిస్తూ జీవో ఇవ్వలేదు..గత ప్రభుత్వం జీవో ఇచ్చి ఉంటే కొనసాగించి వేతనాలు పెంచే వాళ్లమని వివరించారు. జీవోలు లేనందున ప్రస్తుతం రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థ లేదని చెప్పారు. వాలంటీర్ల ను కొనసాగించే అంశమై పరిశీలించాలని సీఎం చంద్రబాబు సూచించారు. మే నెల వరకు మేము వాలంటీర్లకు వేతనాలు చెల్లించాం..వాలంటీర్ల వ్యవస్థపై మాకు విశ్వాసం ఉంది..వాలంటీర్లు ఉంటే మేము కొనసాగించేవాళ్లమని మంత్రి సమాధానమిచ్చారు.

## రెండేళ్ల సమస్యకు నాలుగు వారాల్లోనే పరిష్కారం

- వైద్యఆరోగ్య అవుట్ సోర్స్ ఉద్యోగుల హర్షం
- డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు ధన్యావాదాలు



అమరావతి(చైతన్యరథం): అవుట్ సోర్సింగ్ విధానంలో ఆప్కాస్ ద్వారా ఉద్యోగా ల్లో చేరాం.. మెడికల్ అండ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ విభాగంలో 23 నెలలుగా విధు లు నిర్వహిస్తున్నాం.. విధుల్లో చేరిన నాటి నుంచి వేతనాలు లేవు.. అప్పులు చేసి కుటుంబాలు నెట్టుకొస్తున్నాం.. మేము పనిచేసిన కాలానికి జీతాలు ఇప్పించండి.. ఉద్యోగ భద్రత కల్పించండి అంటూ గత నెలలో మంగళగిరిలో పవన్‌కళ్యాణ్‌కు ఆ శాఖ అవుట్ సోర్స్ ఉద్యోగులు సమస్య చెప్పుకున్నారు. సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చిన పవన్‌కళ్యాణ్ సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి జీతం బకాయిల సమస్యను పరిష్కరించారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు విడుదల కావడంతో మెడికల్ అండ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ విభాగం అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. మంగళగిరి క్యాంపు కార్యాలయం వద్ద పవన్ కళ్యాణ్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. గత రెండేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను నాలుగు వారాలలోపు పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

చైతన్యరథం

# ఆసుపత్రులను పిండేశారు...

# సిండికేట్‌గా దండేశారు..!





- **ఎన్టీఆర్ వైద్యసేవలో వైసీపీ సానుకూల ఉద్యోగుల దందా**
- **భూమిని ఆక్రమించుకున్నాడని ఏసీబీ డీఎస్పీపై బాధితుడు ఫిర్యాదు**
- **అనంతపురం జిల్లాలో 10 ఎకరాలు పైన ఉన్న రైతులకు కూడా ప్రభుత్వ పథకాలు అందించాలని జిల్లా వాసులు విజ్ఞప్తి**

అమరావతి (చైతన్యరథం): ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్‌లో గతంలో వైసీపీ నేతల అండదండలతో చేరిన ఉద్యోగులు వివిధ హోదాల్లో ఉండి ఇతర ఉద్యోగులను అవమానిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని బాధితులు గోడు వెళ్లబోసుకున్నారు. వారు సిండికేట్ గా ఏర్పడి ఆసుపత్రులతో లాబీయింగ్ చేస్తున్నారని.. పెద్ద మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద్ సత్యనారాయణ, లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావులకు కట్టెపోగు వెంకయ్య అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. ప్రభుత్వం వారిపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరాడు వాస్తవాలను విచారించి చర్యలు తీసుకునేలా చూస్తామని నేతలు అర్జీదారునికి హామీ ఇచ్చారు.

**ఏసీబీ డీఎస్పీ ఆక్రమణల దందా**

తమ భూమిని ఏసీబీ డీఎస్పీ మహబూబ్ బాషా ఆక్రమించుకున్నాడని.. అతనిపై మండల రెవెన్యూ అధికారులకు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, విచారణ చేపట్టి తమ భూమిని తమకు ఇప్పించాలని కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం కాల్వ గ్రామానికి చెందిన కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం కాల్వ గ్రామానికి చెందిన కె. శ్రీనివాసులు వాపోయాడు. కరోనా సమయంలో భీమవరంలోని క్వారంటైన్ సెంటర్లో పేషెంట్లకు అవసరమైన వస్తువులను సరఫరాచేసి 4 సంవత్సరాలు దాటిందని, ఇప్పటికీ ఆ బిల్లులు రాలేదని, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన ఆచంట భగవన్నారాయణ ఫిర్యాదు చేశాడు.

వడ్డీలకు తెచ్చి కరోనా బాధితులకు అవసరమైన సామాగ్రిని అందిస్తే బిల్లులు ఇవ్వకుండా ఆఫీసుల చుట్టూ అధికారులు తిప్పుతున్నారని తమకు రావాల్సిన బిల్లులు వెంటనే వచ్చేలా చేసి ఆదుకోవాలని వేడుకున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో అనంతపురం జిల్లాలో పది ఎకరాల భూమి ఉన్న రైతులకు ప్రభుత్వ పథకాలను అమలు పరిచారని, ప్రస్తుతం అవి ఆగిపోయాయని, అనంతపురం కరువు రైతుల దీన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రైతులకు డ్రిప్, స్ప్రింకర్లు అందించడంతో పాటు పింఛన్, రేషన్ కార్డులు మాంజూరు చేయాలని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గానికి చెందిన ఆర్ జి. శివశంకర్ కోరాడు. గ్రామంలో అధికంగా పాడి రైతులు, గొర్ల పెంపకం దారులు ఉన్నారని, పశు వులకు గొర్లకు రోగాలు వస్తే.. పక్క ఊర్లకు వెళ్లి వైద్యం చేయించాల్సి వస్తోందని.. కావున చిన్నగుడిపాడులో పశు వైద్య శాలను ఏర్పాటు చేయాలని ప్రకాశంజిల్లా పెద్ద దోర్నాల మండలం చిన్నగుడిపాడు గ్రామానికి చెందిన జమ్మిగుంపుల రమణబాబు విజ్ఞప్తి చేశాడు.



## బుడమేరుకు వరద.. గత ప్రభుత్వ నిర్లక్ష్యమే

**- జలవనరుల మంత్రి నిమ్మల**

అమరావతి (చైతన్య రథం): ఏపీలో గత ప్రభుత్వ వైఫల్యం, నిర్లక్ష్యం కారణంగానే బుడమేరుకు వరదలొచ్చాయని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తంచేశారు. విజయవాడలో బుడమేరు వాగుకు వచ్చిన వరదలపై శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. బుడమేరు డైవర్షన్ కెనాల్ పూర్తిచేయడంలో



వైకాపా ప్రభుత్వం విఫలమైందని మంత్రి నిమ్మల ఆరోపించారు. గత ఐదేళ్లలో బుడమేరు డైవర్షన్ కెనా ల్ పనుల పూర్తికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని మండిపడ్డారు. ఒకే సారి 15 వేల క్యూసెక్కుల నీరు రావడంతో గండ్లుపడి వరదలు సంభవించాయని వివరించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణం గానే బుడమేరుకు వరదలొచ్చా యని, భవిష్యత్తులో వరదలు రాకుండా 'ఆపరేషన్ బుడమేరు' చేపట్టేందుకు ఎన్డీయే ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి నిమ్మల వివరించారు.

ఇక గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. 2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో పురపాలక శాఖ, పంచా యతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలనుంచి వచ్చిన ప్రతిపాదనల మేరకు ఘాట్ల నిర్మాణాన్ని జలవనరులశాఖ తీసుకుంటుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పుష్కరాలకు ఏర్పాట్లు చేస్తామని వివ రించారు. ప్రతిరోజూ గోదావరి హారతి నిర్వహించాలని నిర్ణయించా మని మంత్రి వెల్లడించారు. అయితే గత ఐదేళ్లలో గోదావరి హారతిని నిలిపివేశా రన్న మంత్రి.. ప్రజల సంస్కృతి,సంప్రదాయాలపై కూడా వైకాపా ప్రభుత్వం దాడి చేసిందని తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు.

## అత్యాచార నిందితులు అరెస్ట్

**లా స్టూడెంట్ గ్యాంగ్ రేప్ కేసు**

విశాఖపట్నం (చైతన్య రథం): ప్రేమ, పెళ్లి పేరుతో దగ్గరై యువతిని నమ్మించి మోసం చేయడమేకాక స్నేహితులతో కలిసి అత్యాచారానికి పాల్పడిన దారుణ ఘటన విశాఖలో కలకలం రేపింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు వంశీతోపాటు అతని స్నేహితులు ఆనంద్, జగదీశ్, రాజేశ్‌లను బుధవారం అరెస్టు చేసిన పోలీసులు కోర్టుకు హాజరుపర్చారు. నిందితుల్లో ముగ్గురు న్యాయ విద్య అభ్యసిస్తున్నారు. మరొకరు ప్రైవేటు మోటార్స్ కంపెనీలో క్యాషియర్‌గా పని చేస్తున్నాడని పోలీసులు తెలిపారు.

## చంద్రబాబుతోనే బీసీల అభ్యున్నతి సాధ్యం

- **వారి సంక్షేమం కోసం బడ్జెట్‌లో రూ.39 వేల కోట్లు**
- **నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**
- **బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత జౌళి మంత్రి సవిత**




అమరావతి(చైతన్యరథం): సీఎం చంద్రబాబు తోనే వెనుకబడిన తరగతుల అభ్యున్నతి సాధ్య మని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లి మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవిత ను బుధవారం నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మర్యాదపూర్వకం గా కలిశారు. కార్పొరేషన్ చైర్మన్‌గా నియ మించినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేష్‌తోపాటు బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధితో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమా లను ప్రజల్లో తీసుకెళ్లతానని తెలిపారు. అనంత రం నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన రుద్రకోటి సదాశివంను మంత్రి సవిత అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో అప్పటి ప్రభుత్వం నుంచి సహకారం లేకపోవడంతో బీసీలు తీవ్రఇబ్బందుల పాలయ్యారు.. నా ఎస్సీ లు.. నా ఎస్టీలు.. నా బీసీలు అంటూ జగన్ అన్నివర్గాల వారిని మోసగించారు.. బీసీ కార్పొ రేషన్‌ను పూర్తిగా నిర్వీర్యంచేశారు. కార్పొరేషన్ నిధులను మళ్లించి బీసీలకు స్వయం ఉపాధికి సబ్సిడీ రుణాలు అందించలేదని మండిపడ్డారు. కుల వృత్తుల వారికి పని ముట్లు అందజేసే ఆద రణ పథకాన్ని నిలిపేశార న్నారు. వాటితోపాటు 2014-19లో నాటి చంద్రబాబు ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి అమ లు చేసిన పథకాలన్నిం టినీ జగన్ రద్దు చేశార న్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో బీసీలకు పూర్వవైభ వం వచ్చిందన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి సీఎం చంద్రబాబు రూ.39వేల కోట్లు కేటాయించారని వివరించా రు. కార్పొ రేషన్ ద్వారా నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రభుత్వం అందజేసే పథకాలను అర్హులకు అందేలా కృషిచేయాలని నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోట సదాశివంకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రి సవితను నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు సత్కరించారు. ఈ కార్య క్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మడకశిరలో రూ.1430 కోట్లతో భారీ పరిశ్రమ

- **ప్రత్యక్షంగా 565 మందికి ఉద్యోగావకాశాలు**
- **కల్యాణి స్ట్రాటిజిక్ సిస్టమ్స్ ఏర్పాటుకు సిద్ధం**
- **బీసీ సంక్షేమం, చేనేత జౌళి మంత్రి సవిత**

అమరావతి(చైతన్యరథం): సత్యసాయి జిల్లాలో కొత్తగా మరో పరిశ్రమ ఏర్పాటు కాబోతోందని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఒక ప్రకటనలో తెలిపారు. మడకశిర మండల కేంద్రంలోని మురారాయనహల్లి గ్రామంలో కల్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్ లిమిటెడ్ ఏర్పాటుకానుందని వివరించారు. రూ.1430 కోట్లతో వెయ్యి ఎకరాల్లో ఈ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. ఈ పరిశ్రమతో 565 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు, పరోక్షంగా వందలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఒకవైపు వేల కోట్ల రూపాయలతో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, అదే సమయం లో అభివృద్ధి కార్యక్రమాలను కూడా పెద్దఎత్తున చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా ఐదేళ్లలో



20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు ముందుకు సాగుతున్నారన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలోకి పెట్టుబడులను ఆహ్వానిస్తూ భారీ ఎత్తున పరిశ్రమలు ఏర్పాటుకు కృషిచేస్తున్నామని వివరించారు. గత వైసీపీ హయాంలో వేధింపులు తాళలేక రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలను వెనక్కి రప్పించడానికి సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిని ప్రశంసించారు.

# మాల యువతకు వివిధ పథకాలతో ప్రోత్సాహం

### మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్





అమరావతి (చైతన్యరథం): గతం ప్రభుత్వం మాలల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వం వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని ఏపీ మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లిలోని షెడ్యూల్ కులాల కార్పొరేషన్ కార్యాలయంలో కొత్త చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇతర పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం ఐదేళ్లపాటు సంక్షేమ రంగాన్ని తుంగలో తొక్కేసిందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మాల యువత అభివృద్ధికి అందించాల్సిన పథకాలను కూడా ఇవ్వకుండా దారి మళ్లించారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కార్పొరేషన్ ద్వారా పథకాలు అందించేందుకు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. అందువల్లే ప్రతి కార్పొరేషన్‌కూ పాలక మండళ్లు నియామకాలు చేస్తున్నారన్నారు. మాల యువతను సంక్షేమ, అభివృద్ధి రంగాల్లో భాగస్వాములను చేసేందుకు చైర్మన్‌గా తన వంతు సహకారం అందిస్తానన్నారు. కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.18,000 కోట్లకు పైగా సంక్షేమ రంగానికి, రూ.340 కోట్లు రాయితీలకు కేటాయించారని చెప్పారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, అశోక్ రెడ్డి, విజయ్ కుమార్, గిద్ది సత్యనారాయణ, ఉగ్ర నరసింహా రెడ్డి, ఏపీ మారిటోరియం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏపీ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ శివ దత్తు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ వీసీ మరియు జనరల్ మేనేజర్ కే. కృష్ణ వేణి, గుంటూరు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ప్రేమ కుమారి, ఈవో ఎన్. మంగారావు, నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విశాఖ డెయిరీ కుంభకోణంపై అట్టుడికిన అసెంబ్లీ

### - పాలక వర్గం అవినీతిపై పల్లా శ్రీనివాసరావు ధ్వజం



అమరావతి (చైతన్యరథం) : సహకార రంగంలో ఉన్న విశాఖ డెయిరీని కార్పొరేట్ చట్టంలోకి మార్చడం వల్లే అవినీతి సోకి కుంభకోణంలో కూరుకుపోయిందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు ధ్వజమెత్తారు. బుధవారం శాసన సభలో డెయిరీపై చర్చ వాడిగా వేడిగా జరిగింది. రెండు వేల కోట్ల రూపాయల టర్నోవర్ ఉన్న డెయిరీ నష్టాల బారిన పడటానికి అవకతవకలే ప్రధాన కారణమని పల్లా ఆరోపించారు. రెండున్నర లక్షల మంది పాడి రైతుల జీవితాలను అడ్డం పెట్టుకుని వేల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని అని వ్యాఖ్యానించారు.

చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఒకే కుటుంబానికి చెందినవారేనని, వారే ట్రస్టు ఏర్పాటు చేసి నిధులను దుర్వినియోగం చేస్తున్నారని పల్లా పేర్కొన్నారు. తక్కువ ధరకు పాలను కొనుగోలు చేసి, మార్కెటింగ్ చేస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. సహకార రంగం ద్వారా ప్రభుత్వం నుంచి ప్రయోజనాలు పొంది, 2006లో కంపెనీ చట్టం కింద మార్పు చేసుకొని ఆస్తులను కాజేశారని అని ఆరోపించారు.

రైతుల సంక్షేమం కోసం వినియోగించాల్సిన నిధులను ఎన్నికల ఖర్చులకు మళ్లించారన్నారు. మూడు వందల రూపాయల చొప్పున పాడి రైతుల నుంచి వసూలు చేసి, చెన్నై, బెంగుళూరులలో విలాసవంతమైన భవనాలు నిర్మించుకున్నారన్నారు. సీఐడీ, జ్యుడీషియల్ లేదా హౌస్ కమిటీ ద్వారా విచారణ జరిపించాలని పల్లా డిమాండ్ చేశారు.

**గళమెత్తిన వెలగపూడి**

టీడీపీ నేత వెలగపూడి రామకృష్ణబాబు విశాఖ డెయిరీ యాజమాన్యం తీరుపై విరుచుకుపడ్డారు. చట్టం మార్పుతో వందల కోట్ల విలువైన ఆస్తులను కాజేసి, నాలుగు రాష్ట్రాల్లో దాచుకున్నారని ఆరోపించారు.



పాల సేకరణ, మార్కెటింగ్, డైరక్టర్ల నియామకాల వరకు అన్నీ ఒకే కుటుంబం ఆధీనంలో ఉండి, పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు. రైతుల సంక్షేమం కోసం కేటాయించిన భూములు, నిధులు అన్నీ అక్రమ మార్గాల్లో ఉపయోగించారు. బినామీ వ్యవస్థతో డెయిరీ ఆస్తులను మటుమాయం చేశారని ధ్వజమెత్తారు. జగన్ మోహన్ రెడ్డి ఇసుక కుంభకోణం కన్నా విశాఖ డెయిరీ కుంభకోణం పెద్దదిగా ఉందని అన్నారు. రైతుల నుంచి దోచుకున్న రూ. 400 కోట్ల విలువైన భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

**సభా కమిటీ వేద్దాం.. మంత్రి అచ్చెన్నాయుడు ప్రతిపాదనలు**



మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, 2004లో కోఆపరేటివ్ ట్రిబ్యునల్ కంపెనీకి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చిందని ప్రస్తుతం హైకోర్టులో కేసు నడుస్తోందని వెల్లడించారు. పాల ధర తగ్గించడం, దాణా ధర పెంచడం వంటి చర్యలు రైతులకు అన్యాయం చేస్తాయని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు. సభా కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన అచ్చెన్నాయుడు, అందరి సమ్మతితో స్పీకర్ ఆమోదం తెలిపారు. విశాఖ డెయిరీ అవకతవకలపై హౌస్ కమిటీ విచారణ చేపడుతుందని ప్రకటించారు.

### చంద్రబాబు ప్రభుత్వంలో

# చీఫ్ విప్ పదవి అదృష్టంగా భావిస్తున్నా : జీవీ ఆంజనేయులు

**- జేకేసీ పూర్వ విద్యార్థిగా పేరు నిలబడతా**



గుంటూరు, (చైతన్యరథం) : కూటమి ప్రభుత్వంలో అసెంబ్లీలో చీఫ్ విప్‌గా పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని వినుకొండ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఎంతోమంది నాయకులు, ఉన్నతాధికారులు, వివిధ హెూదాల్లో స్థిరపడిన ప్రముఖుల కార్ఖానాగా ఉన్న గుంటూరు జేకేసీ కళాశాల పేరు మరింత ఇనుమడించేలా చీఫ్ విప్ హెూదాలో సమర్థవంతంగా పనిచేస్తానని వెల్లడించారు. బుధవారం గుంటూరు జేకేసీ కళాశాలలో నూతనంగా నిర్మించిన ఆడిటోరియాన్ని డీజీపీ ద్వారకా తిరుమలరావు, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కలిసి ప్రారంభించారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో జాగర్లమూడి లక్ష్మయ్య చౌదరి పేరుతో ఆడిటోరియాన్ని నిర్మించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జీవీ మాట్లాడుతూ జేకేసీ కళాశాలలో సుమారు రూ.2.50 కోట్లకుపైగా నిధులతో ఇంత చక్కటి ఆడిటోరియం నిర్మించడం అభినందనీయమ న్నారు. జేకేసీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మాదల శ్రీనివాసు, చుక్కపల్లి రమేష్, చంద్రమౌళి విలువైన సమయం వెచ్చించి అద్భుతంగా నెలకొల్పారని కొనియాడారు. చక్కటి ఆడిటోరియాన్ని భావితరాలకు అందించినందుకు వారిని, విరాళాలు అందించిన దాతలను ప్రత్యేకంగా అభినందించారు. డీజీపీ ద్వారకా తిరుమలరావు జేకేసీ కళాశాల విద్యార్థి కావడం చాలా ఆనందంగా, గర్వంగా ఉందని జీవీ పేర్కొన్నారు. ద్వారకా తిరుమలరావు సమర్థత, నిజాయతీని చూసే సీఎం చంద్రబాబు ఆయనకు తాను ఒక నిరుపేద రైతు కుటుంబం నుంచి వచ్చి ఈ కళాశాలలో చదువుకుని ప్రభుత్వ చీఫ్ విప్ అయినందుకు సంతోషంగా ఉందన్నారు.



**సీఎం చంద్రబాబు నాయుడుతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి భేటీ**

నియోజకవర్గంలో సమస్యలతో పాటు రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులకు నిధులు, పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు, కొత్త పరిశ్రమల ఏర్పాటు తదితర అంశాలపై సీఎం మాట్లాడుతున్న సోమిరెడ్డి

# రాష్ట్రంలో రూ.541.68 కోట్ల ధాన్యం కొనుగోలు

### - మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



ఒంగోలు (చైతన్యరథం): ఇప్పటి వరకు రాష్ట్రంలో రూ.541.68 కోట్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసర ఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రైతుల కుటుంబాల్లో ఎన్నడూ లేని ఆనందం చూశామన్నారు. పంట పొలాల్లో పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. ధాన్యం విక్రయించిన 24 గంటల్లో నగదు జమ కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎప్పుడెప్పుడు నగదు జమ పడేది అని ఎదురుచూపులు చూసేవారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏపీలో ధాన్యం కొనుగోలుపై పటిష్ట ప్రణాళిక అమలు చేసిందన్నారు. ధాన్యం అమ్మిన 24 గంటల్లో నగదు అకౌంట్లోకి జమ అవడం చాలా ఆనందంగా, సంతోషంగా ఉందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.

**కూటమి ప్రభుత్వం.. మంచి ప్రభుత్వం!**

ధాన్యం అమ్మిన రైతు ఖాతాల్లో 24 గంటల నుంచి 48 గంటల్లో నగదు జమ చేసే విధానం అమలులోకి తెచ్చినది కూటమి ప్రభుత్వం అని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రంలో పార్వతీపురం మన్యం, తూర్పు, పశ్చిమ, ఏలూరు, కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో మొత్తం 741 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 31489 మంది రైతుల నుంచి 2,35,410.680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఇప్పటివరకు రూ.541.68 కోట్ల ధాన్యం కొనుగోలు చేశామని, ఇందులో రూ. 516.21 కోట్లు చెల్లింపు జరిగిందన్నారు. 24 గంటల్లోపు రూ.501.34 కోట్లు రైతులు ఖాతాలో జమ చేశామని, 24 గంటల నుంచి 48 గంటల్లో రైతు ఖాతాల్లో జమ చేసిన నగదు మొత్తం రూ. 14.87 కోట్లు అని తెలిపారు.

ధాన్యాన్ని ఎక్కడ అమ్ముకోవాలో రైతులే నిర్ణయించుకునేలా ప్రభుత్వం వాట్సాప్ చాట్‌బోర్డ్‌ను ప్రవేశపెట్టిందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా మొబైల్ ద్వారా ప్రభుత్వం ప్రత్యేక వాయిస్ సేవలు కూడా అందిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా గోతాల సరఫరా నుంచి రవాణా వరకు అన్ని విధానాలు సులభతరం చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# విపత్తుల నివారణకు ప్రత్యేక ప్రణాళిక

అమరావతి (చైతన్యరథం) : భవిష్యత్తులో విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో అధికారులకు విపత్తుల్లో అమలు చేయాల్సిన ప్రణాళికలు, విధివిధానాలపై అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.

ప్రభుత్వ శాఖల్లో పనిచేసే రాష్ట్రస్థాయి అధికారి నుంచి క్షేత్రస్థాయిలోని అధికారుల వరకు విపత్తుల నిర్వహణలో సామర్థ్యాల పెంపుదలకు శిక్షణా కార్యక్రమాలు రూపొందించేందుకు డిపార్ట్‌మెంట్ అధికారులతో ఎండి రోణంకి కూర్మనాథ్ బుధవారం సమావేశం నిర్వహించారు.

సంబంధిత శాఖల్లోని ట్రైనర్ ఆఫ్ ట్రైనర్స్ విపత్తులకు ముందు సంసిద్ధత, విపత్తుల సమయంలో, విపత్తుల తరువాత పరిస్థితులపై ట్రైనింగ్ మాడ్యూల్స్‌తో సాంకేతికత వినియోగం, ఇతర విశ్లేషణాత్మక అంశాలపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని రోణంకి కూర్మనాథ్ సూచించారు. ప్రభుత్వ శాఖల్లో క్షేత్రస్థాయి వరకు సిబ్బంది నైపుణ్యాన్ని మరింత పటిష్టం చేసేందుకు వచ్చే నెల మొదటివారం నుంచి విపత్తుల నిర్వహణపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఐజీ (ఏపీఎస్పీ 3వ రేంజ్) సీతారామ్, ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ వెంకటరమణ, ఎస్డీఎంఏ ఈడీ నాగరాజు, ఏవో తిరుమల కుమార్, కెపాసిటీ బిల్డింగ్ ఆఫీసర్ తనూజ,ప్రాజెక్టు మేనేజర్ బస్వంత్ రెడ్డి, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గురుకులం అభివృద్ధికి సహకరించాలి

- సీఎంకు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే గొండు శంకర్



అరసవల్లి (చైతన్యరథం): కల్లిపల్లి సముద్ర తీరంలో ఉన్న సంప్రదాయ గురుకులం అభివృద్ధికి సహకరించాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, గురుకులం డైరెక్టర్, నృత్య కళాకారిణి స్వాతి సోమనాథ్ కోరారు. ఈ మేరకు వారు మంగళవారం విజయవాడలో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుకు వినతిపత్రం అందజేశారు. కాగా శ్రీకాకుళం నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోగా, అవి పరిశీలించి మంజూరుచేసిన నిధులను సీఎం లబ్దిదారులకు ఎమ్మెల్యే శంకర్ సమక్షంలో అందజేశారు.

## మన్యంలో పెరిగిన చలి తీవ్రత



పాడేరు (చైతన్యరథం): మన్యంలో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతుండడంతో చలి తీవ్రత పెరుగుతున్నది. మంగళవారం పాడేరు మండలం మినుములూరు, ముంచంగిపుట్టులో 9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఏడాదిలో ఉష్ణోగ్రత సింగిల్ డిజిట్ నమోదు కావడం ఇదే తొలిసారి. ఇన్నాళ్లుగా కనిష్ఠ 12 నుంచి 16 డిగ్రీలు నమోదయ్యేది. కానీ గత మూడు రోజులుగా ఏజెన్సీలోని వాతావరణం పూర్తిగా మారిపోయింది. దీంతో ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. ఫలితంగా ఉదయం తొమ్మిదిన్నర గంటల వరకు పొగమంచు దట్టంగా కురుస్తుండగా, కేవలం మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు మాత్రమే ఒక మోస్తరుగా ఎండ ప్రభావం చూపుతున్నది. మధ్యాహ్నం మూడు గంటల నుంచి చలి వాతావరణం కొనసాగుతున్నది. ప్రస్తుత చలికి పలువురు ఉన్ని దుస్తులు ధరిస్తుండగా, మరి కొందరు చలి మంటలుకాగుతూ ఉపశమనం పొందుతున్నారు.

## సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించాలి

- కార్యకర్తలకు ఎంపీ కలిశెట్టి పిలుపు



ఎచ్చెర్ల (చైతన్యరథం) : విజయనగరం పార్లమెంట్ పరిధిలోని ఎచ్చెర్ల నియోజకవర్గం, లావేరు మండల హెడ్ క్వార్టర్స్, గోవిందపురం పంచాయితీ రామునిపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముప్పిడి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయనగరం పార్లమెంట్ సభ్యులు ఎంపీ అప్పలనాయుడు పాల్గొన్నారు. అనంతరం అప్పలనాయుడు మాట్లాడుతూ... తెలుగుదేశంపార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు."తెలుగుదేశంపార్టీ కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావడానికి కృషి చేస్తుంటే, ప్రతి కార్యకర్తకు మేము అండగా ఉంటాము," అని ఆయన స్పష్టం చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తూ పార్టీ శ్రేణుల్లో ఒక కొత్త ఉత్తేజాన్ని నింపిందని, ఈ కార్యక్రమం ద్వారా పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. సభ్యత్వ నమోదు సంఖ్యను రెట్టింపు చేయాలని, సభ్యత్వం తీసుకుంటే కలిగే ప్రయోజనాల గురించి ప్రతిఒక్కరికి తెలియజేయాలని అప్పలనాయుడు తెలిపారు. అనంతరం, లావేరు మండలం గోవిందపురం పంచాయతీ రామునిపాలెం గ్రామంలో టీడీపీ నాయకుడు ఇనపకుర్తి భాస్కరరావుకు చెందిన నూతన బోర్‌వెల్ వాహనాన్ని ఎంపీ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి టీడీపీ మాజీ ఇన్‌ఛార్జ్ త్రిమూర్తులురాజు, లావేరు మండల టీడీపీ సీనియర్ నాయకులు తోటయ్య దొర, జగ్గం దొర, వెంకటేశ్వరరావు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు ఉద్యమ కార్యాచరణ ప్రకటించిన పరిరక్షణ పోరాట కమిటీ



విశాఖ (చైతన్యరథం): విశాఖ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్టీల్‌ప్లాంటును ప్రైవేటీకరించబోమని, సెయిల్‌లో విలీనం చేస్తామని ప్రకటన చేయాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఇంటక్ కార్యాలయంలో కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ నెల 23న విశాఖ జిల్లాలో గల ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాజకీయ పార్టీల అధ్యక్షులతో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటుచేయాలని నిర్ణయించామన్నారు. 24న పాతగాజువాక నుంచి కొత్తగాజువాక వరకూ భారీ ర్యాలీ, సమావేశం, 27న ఉత్తరాంధ్ర మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. ఇక 28వ తేదీ ఉదయం ఎనిమిది నుంచి మరుసటిరోజు సాయంత్రం ఆరు గంటల వరకు (34 గంటలు) కూర్మన్నపాలెంలోని శిబిరంలో దీక్ష చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా ఉద్యమ కార్యాచరణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, జె.అయోధ్యరామ్, కేఎస్ఎన్ రావు, వరసాల శ్రీనివాసరావు, జె.రామకృష్ణ, కారు రమణ, యు.రామస్వామి, అప్పారావు పాల్గొన్నారు.

## జీసీసీ డైరెక్టర్లుగా ముగ్గురు కూటమి నేతలకు అవకాశం

- బొర్రా నాగరాజు, పాంగి రాజారావు, వంపూరు గంగులయ్య నియామకం

విశాఖ (చైతన్యరథం): గిరిజన సహకార సంస్థ(జీసీసీ) చైర్మన్‌గా మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్‌ను ఇటీవల నియమించిన కూటమి ప్రభుత్వం తాజాగా జీసీసీ డైరెక్టర్లుగా ముగ్గురు కూటమి నేతలకు అవకాశం కల్పించింది. పాడేరుకు చెందిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్స్ ఉపాధ్యక్షుడు బొర్రా నాగరాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు, జనసేన పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ వంపూరు గంగులయ్యలను జీసీసీ డైరెక్టర్లుగా కూటమి ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు బుధవారం రాత్రి ఉత్తర్వులు వెలువడ్డాయి. వీరిలో బొర్రా నాగరాజు టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉండగా, జనసేన నేత గంగులయ్య పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అలాగే అరకులోయ నియోజకవర్గానికి చెందిన పాంగి రాజారావు సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా అరకులోయ అసెంబ్లీలో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. మన్యంలో పాడేరు, అరకులోయ అసెంబ్లీ స్థానాల్లోని టీడీపీ, బీజేపీ, జనసేన నేతలకు జీసీసీ డైరెక్టర్లుగా అవకాశం కల్పించడంపై కూటమి నేతలు, శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.





## వైసీపీ నిర్లక్ష్యంతో క్రీడాకారుల అవస్థలు



చీపురుపల్లి (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో క్రీడాకారులకు అవస్థలు తప్పడం లేదు. చీపురుపల్లి-గరివిడి పట్టణాల మధ్య అగ్నిమాపక కేంద్రం వెనుక ఆరేళ్ల కిందట చేపట్టిన క్రీడా వికాస కేంద్రం నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో అవస్థలు వెంటాడుతున్నాయి. చీపురుపల్లిలో మైదానం నిర్మించాలని 20 ఏళ్లగా యువత కోరుతున్నారు. ఈ నేపథ్యంలో గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే కిమిడి మృణాళిని చొరవతో 5 ఎకరాల స్థలంలో రూ.2 కోట్లతో ఈ వికాస కేంద్రం నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇండోర్ స్టేడియం, విశ్రాంత, దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు 50 శాతం పూర్తయ్యాయి. వైకాపా వచ్చాక ఒక్క అడుగు ముందుకు కదల్లేదు. దీంతో క్రీడా శిక్షకులు, సాధకులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, మిగుల పనులు పూర్తికి చర్యలు తీసుకుంటామని ఇంజినీరింగ్ అధికారి రమేష్ తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచిన మంత్రి కందుల

- ఆర్థిక సాయంతో పాటు నిత్యావసరాలు అందజేత

నిడదవోలు (చైతన్యరథం): రూరల్ మండలం తాడిమళ్ల గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురై ఇళ్లు కోల్పోయిన దిరుసుమిల్లి నాగేశ్వర రావు కుటుంబానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో ఎమ్మార్వో నాగరాజు నాయక్, స్థానిక కూటమి నాయకుల చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వం తరపున నిత్యావసర వస్తువులు, వ్యక్తిగతంగా రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. నిత్యావసర వస్తువుల్లో భాగంగా 25 కేజీల బియ్యం, 1 కిలో కందిపప్పు, 1 కిలో బంగాళ దుంపలు, 1 కిలో ఉల్లిపాయలు, 1 కేజీ ఆయిల్ ప్యాకెట్ పంపిణీ చేశారు. అగ్ని ప్రమాదానికి పూర్తిగా ఇళ్లు దగ్ధమైందని ఈ కష్ట కష్టకాలంలో మంత్రి కందుల దుర్గేష్ గొప్ప మనసు చాటుకొని తమ కుటుంబానికి భరోసానిచ్చారని, ఆయన అందించిన ఆర్థిక సాయం వెలకట్టలేనిదని బాధిత దిరుసుమిల్లి నాగేశ్వర రావు కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది. దుర్గేష్ లాంటి నాయకుడు కల్పించిన భరోసాతో ధైర్యంగా ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో నాగరాజు నాయక్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పోలిరెడ్డి వెంకటరత్నం, గ్రామ జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# పార్టీ సభ్యత్వాలు పెద్దఎత్తున చేపట్టండి

- శ్రేణులకు పిలుపునిచ్చిన టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి



రాజమహేంద్రవరం రూరల్ (చైతన్యరథం): నియోజకవర్గం బుధవారం ఉదయం మున్సిపల్ డివిజన్ 16వ వార్డ్ ఆదర్శనగర్ నందు ఎం.ఎం.ఎల్ రాజు, ఏడాకుల వెంకటేశ్వరరావు, రాజని వెంకటరమణ ఆధ్వర్యంలో తెలుగు దేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. రాజమ హేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశానుసరం గోరంట్ల రవిరామ్ కిరణ్ సారాధ్యన సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతోంది. సభ్యత్వ నమోదు చేసుకోవడం ద్వారా కలిగే ఉపయోగాలను తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే తెలుగుజాతికి సేవ చేస్తున్నట్లుగా భావించాలన్నారు. టీడీపీ సభ్యత్వం పొందాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, నారా లోకేశ్ సూచనల మేరకు తాను దేశం మొత్తం తిరుగుతూ పార్టీ సభ్యత్వం నమోదుపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పార్టీని దేవాలయంగా భావించాలని కోరారు. పార్టీ తమకేం చేస్తుందో అవేదానికంటే పార్టీకి మనమేం చేస్తున్నామని ఆలోచించాలన్నారు. ప్రతి ఒక్కరూ టీడీపీలో చేరడంతో పాటు ఒక్కొక్కరు వందమందిని చేర్చాలన్నారు. ప్రధానంగా శాశ్వత సభ్యత్వాలను పెంచాలన్నారు. పార్టీ సంక్షేమ విభాగం నుండి కార్యకర్తకు రూ.5 లక్షలు ప్రమాద భీమా వర్తిస్తుందని, కార్యకర్తలు కుటుంబాలలోని విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయం అందిస్తుందని, కార్యకర్తలు లేదా వారి కుటుంబ సభ్యుల ఉపాధికి సహకారం అందిస్తుందన్నారు. పార్టీ ఎంపవర్మెంట్ విభాగం ద్వారా నైపుణ్య శిక్షణ మరియు ఉద్యోగాల అవకాశాలు ఉంటాయని అన్నారు. కార్యకర్తలు లేదా వారి కుటుంబ సభ్యులు అనారోగ్యం పాలైతే చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుందని, సహజ మరణం చెందిన వారికీ మట్టి ఖర్చులకు తక్షణమే 10 వేలు కుటుంబ సభ్యులకు అందజేస్తామని రవిరామ్ కిరణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ శీలం గోవింద్, కోడూరు మల్లి నాయుడు, అప్పలనాయుడు, కృష్ణ, ధనరెడ్డి, వాగేశ్వరీదేవి, కన్నతల్లి, పార్వతిబాయ్, శ్రీదేవి, వెంకట లక్ష్మి, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ మహిళలకు డ్వాక్రా రుణాలు అందజేత

భీమవరం (చైతన్యరథం): డ్వాక్రా సంఘాల్లోని ఎస్సీ మహిళల ఆర్థిక అభ్యున్నతికి వ్యాపార సబ్సిడీ రుణాలు ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధమైంది. ప్రధానమంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదయ్ యోజన(పీఎం అజయ్) కింద రూ.50 వేలు సబ్సిడీతో రుణాలు మంజూరుచేస్తారు. ఏపీ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ డ్వాక్రా మహిళలు రుణాలు పొందేలా అవకాశం కల్పించారు. గతంలో వడ్డీ లేని రుణాలు ఇచ్చేవారు. కూటమి ప్రభుత్వంలో రాయితీని జత కలిపారు. రాయితీని మినహాయించి మిగిలిన మొత్తాన్ని లబ్ధిదారులు వడ్డీ లేకుండా చెల్లించుకునే వెసులుబాటు ఇచ్చారు. జిల్లాలో 62 యూనిట్‌లకు సబ్సిడీ రుణాలు ఇచ్చేలా నిర్ణయించారు. వ్యాపారం చేసుకోవాలనుకునే ఎస్సీ మహిళలు వీటికి దరఖాస్తు చేసుకోవాలి. జిల్లాలో 3,187 డ్వాక్రా సంఘాలకు గాను మూడు లక్షల 20 వేల సభ్యులు ఉన్నారు. వీరిలో 60 వేల మంది ఎస్సీ మహిళలు. వీరిలో మండలాల వారీగా నిర్ణయించిన యూనిట్ల ప్రకారం రుణాలు పొందవచ్చు.



# మంత్రి నిమ్మల సమక్షంలో టీడీపీలో చేరిన పలువురు వైసీపీ నాయకులు

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి టీడీపీలోకి చేరుతున్నారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో వైసీపీ ఖాళీ అయింది. తాజాగా, ఆ పార్టీ అధినేత జగన్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలంలోని 8 గ్రామాల సర్పంచులు వైసీపీకి గుడ్ బై చెప్పి మంత్రి నిమ్మల రామానాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు.

జగన్ పాలనలో సర్పంచులకు కనీస గౌరవం కూడా దక్కలేదు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా భావించి పని చేసిన సర్పంచుల పరిస్థితి దీనంగా మారింది. గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం అప్పులు చేసి మరి పనులు చేశారు. వారు చేసిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి గ్రామ పంచాయతీలకు నిధులు రాక, చేసిన అప్పులు తీర్చలేక సర్పంచులు కొందరు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. ప్రభుత్వం స్పందించి సర్పంచులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని వైసీపీ పాలనలో రోడ్డుపై ఆందోళనలు చేసినా ఫలితం మాత్రం కనిపించలేదు. ఈ నేపథ్యంలోనే వైసీపీ సర్పంచులకు జగన్ పార్టీపై అసహనం ఏర్పడిందని అందుకే ఆ పార్టీని వీడి టీడీపీలోకి చేరారని తెలుస్తుంది.

## వైసీపీ నేత విశ్వరూప్ కుమారుడుకి బెయిల్ నిరాకరణ

అమలాపురం: అయినవిల్లికి చెందిన దళిత యువకుడు, వాలంటీర్ జనుపల్లి దుర్గాప్రసాద్ హత్యకేసులో అరెస్టయి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ కుమారుడు శ్రీకాంత్‌కు న్యాయస్థానం బెయిల్ నిరాకరించింది. అమలాపురంలోని కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు శ్రీకాంత్‌కు సంబంధించి బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. మంగళవారం రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి వి.నరేష్ బెయిల్ నిరాకరించారు. దుర్గాప్రసాద్ 2022 జూన్ 6న హత్య చేయబడ్డారు. ఘటనకు ముందు శ్రీకాంత్ అనుచరుడు వి. ధర్మేష్ దుర్గాప్రసాద్‌ను తన వెంట తీసుకువెళ్లారు. ఆ తర్వాత కోడిపల్లి రేవులో మృతదేహం కనిపించింది. దీంతో ప్రసాదును హత్యచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన భార్య శ్రావణసంధ్య పోలీసులను ఆశ్రయించినా కేసు తేలలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక మంత్రి వాసంశెట్టి సుభాషుకు మొరపెట్టుకోవడంతో ఆయన డీజీపీ దృష్టికి తీసుకువెళ్లారు. విచారణ అనంతరం ధర్మేషును, శ్రీకాంతను అరెస్టు చేసి కారాగారానికి తరలించారు.

## సదరం శిబిరానికి పోటెత్తిన విభిన్నప్రతిభావంతులు

- సరైన సౌకర్యాలు లేకపోవడంపై ఆందోళన

ఏలూరు (చైతన్యరథం):ఏలూరు సర్వజన ఆసుపత్రి వద్ద మంగళవారం నిర్వహించిన సదరం శిబిరానికి విభిన్న ప్రతిభావంతులు పోటెత్తారు. దీంతో అక్కడ రద్దీ వాతావరణం నెలకొంది. ఎక్కువ మంది రావటంతో వైద్యులు పరీక్షించి ధ్రువీకరించే విభాగం ముందు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయకపోటంతో ఇబ్బంది పడ్డారు. బల్లలు లేకపోవటంతో చాలామంది సహాయకులుగా వచ్చినవారు నిలుచోవాల్సి వచ్చింది. పరిస్థితిని గమనించిన సంబంధిత వైద్యులు కొంతమంది నడవలేని స్థితిలో ఉన్న వారి వద్దకు వచ్చి పరీక్షలు నిర్వహించి వివరాలు నమోదు చేసుకోవటంతో బాధితులకు కొంత ఊరట లభించింది. వైకాపా హయాంలో పింఛను అందుకోలేకపోయామని కొత్తగా దరఖాస్తు చేసుకొనేందుకు సదరం శిబిరానికి వచ్చామని చెబుతున్నారు. కనీసం మంచినీటి సౌకర్యం కూడా ఏర్పాటు చేయలేదని వీరంతా వాపోతున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# పట్టిసీమ పంపులు ద్వారా నీరు విడుదల



పోలవరం: పోలవరం మండలం పట్టిసీమ వద్ద 19 పంపుల ద్వారా ప్రాజెక్టు కుడి కాలవలోకి 6726 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పర్యవేక్షణ డీఈ పెద్దరాజు చెప్పారు. గత 9 రోజులుగా ఎత్తిపోతల పథకంలోని 23 పంపుల ద్వారా కృష్ణా డెల్టాకు నీరు విడుదల చేస్తున్న అధికారులు క్రమేపి పంపులను తగ్గిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు కుడి కాలువ ద్వారా 15 టీఎంసీలు నీరు విడుదల చేసినట్లు డీఈ వెల్లడించారు. కృష్ణా డెల్టాలో పంటలు ఆలస్యంగా వెయ్యటం వలన తడుల కోసం పై అధికారులు ఆదేశాల మేరకు ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం నవంబర్ నెలలో ఎత్తిపోతల పథకం ద్వారా మీరు నీరు విడుదల చేశామన్నారు.

# 24 గంటల్లోనే ధాన్యం సొమ్ము... రైతన్నల హర్షం



కాకినాడ (చైతన్యరథం): కనీస మద్దతు ధర కల్పిస్తూనే రైతుకు నచ్చిన చోటే ధాన్యాన్ని విక్రయించుకునేలా కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించింది. దళారులు, మధ్యవర్తుల పెత్తనానికి అడ్డుకట్ట వేసేలా ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన 24 గంటల్లోగా సొమ్ము జమయ్యేలా ఏర్పాట్లు చేసారు. గత వైకాపా ప్రభుత్వంలో రబీలో విక్రయించిన ధాన్యానికి సొమ్మివ్వకుండా ఎగ్గొట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వాటిని రైతుల ఖాతాలకు జమ చేశారు. డెల్టా మండలాల్లో వరికోతలు ఊపందుకున్నాయి. 9వ తేదీ నుంచి ఖరీఫ్ ధాన్యం సేకరణ మొదలైంది. కనీస మద్దతు ధర(ఎంఎస్పీ) కన్నా ఎక్కువకు మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. విదేశాలకు ఎగుమతి చేసే బియ్యం ధర పెంచడం, ఇతర రాష్ట్రాల్లో ఇక్కడి బియ్యానికి మంచి డిమాండ్ ఉండటంతో ఎంఎస్పీ కన్నా ఎక్కువ ధరకు బహిరంగ మార్కెట్లో కొంటున్నారు. సాధారణ రకం క్వింటాకు రూ.2,300, గ్రేడ్-ఏకు రూ.2,320 మద్దతు ధర ప్రభుత్వం కల్పిస్తోంది. దీని కన్నా అదనంగా బహిరంగ మార్కెట్లో క్వింటాకు (గ్రేడ్-ఏ, సాధారణ రకం) రూ.2,340 నుంచి రూ.2,372 వరకు చెల్లిస్తున్నారు. ఇప్పటికి 9,851 టన్నులను ప్రైవేటు వ్యక్తులు సేకరించారు. రైతు అవసరాన్ని ఆసరాగా చేసుకుని తక్కువ ధరకు ధాన్యాన్ని కొనకుండా యంత్రాంగం దృష్టి పెట్టాలని రైతులు కోరుతున్నారు.

## పంట కాల్వల మరమ్మత్తులుపై దృష్టి సారించాలి : వేగుళ్ళ



అసెంబ్లీ సమావేశాల్లో రైతు సమస్యలపై గళం విప్పారు మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు. గత ఐదేళ్ళగా నియోజకవర్గంలో పంట కాల్వలు, మురికి కాల్వలు నిర్లక్ష్యానికి గురి కావడంతో సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే వర్షాలు ఎక్కువగా వచ్చినా నీరు పోయే మార్గం లేక రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. తక్షణం కాల్వలలో సిల్ట్ తీయడంతో పాటు లాకులకు మరమ్మత్తులు చేపట్టాలని, అలాగే అవసరమైన చోట కల్వర్టులు నిర్మించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# 3 లక్షల చేరువలో పట్టభద్రుల దరఖాస్తులు

కాకినాడ (చైతన్యరథం): : ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో ఓటు నమోదుకు పెద్దఎత్తున దరఖాస్తులు వస్తున్నాయి. వీటిలో ఆన్లైన్లో నమోదవుతున్నవే ఎక్కువ. ముసాయిదా జాబితా ప్రకటించకుండానే ఈ నియోజకవర్గంలో ఓటుకు వచ్చిన దరఖాస్తులు 3 లక్షలకు చేరువయ్యాయి. సెప్టెంబరు 30 నుంచి అవకాశం ఇవ్వగా ప్రారంభంలో చాలా తక్కువగా వచ్చాయి. గత 15 రోజుల్లో లక్షల్లో వచ్చాయి. ఈనెల 6 వరకు దాఖలైనవి విచారించి, అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించి, 23న ప్రచురించనున్న ముసాయిదా జాబితాలో పేర్లు చేరుస్తారు. అదే రోజు నుంచి డిసెంబరు 9 వరకు మళ్లీ అర్హుల నుంచి ఓటుకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇప్పటికి 2,98,251 దరఖాస్తులు ( ఆన్లైన్లో 1,74,392, ఆఫ్లైన్లో 1,23,859 వచ్చాయి).. డిసెంబరు 9 నాటికి 3.33 లక్షలకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. ఈనెల 23న ముసాయిదా జాబితా ప్రచురించాల్సిన నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఆన్లైన్, ఆఫ్లైన్ దరఖాస్తుల వివరాలను కంప్యూటరీకరణ చేస్తున్నారు.

జోన్ - 3
(మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)
చైతన్యరథం

# విజయవాడను వరద రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

**◆ బుడమేరు పాపం ముమ్మాటికి వైసీపీదే... మండిపడ్డ మంత్రి నిమ్మల రామానాయుడు**



అమరావతి (చైతన్యరథం): విజయవాడను వరద రహిత ప్రాంతంగా తీసుకువచ్చేలా బుడమేరు వాగు తో పాటు ఓల్డ్ ఛానల్ పనులను పూర్తి చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. బుధవారం అసెంబ్లీ సమావేశంలో బుడమేరు యాక్షన్ ప్లాన్‌పై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. బుడమేరు వాగు పట్ల గత వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం, పాపం కారణంగానే విజయవాడ వరద ముంపుతో ఐదు ఆరు లక్షల మంది నిరాశ్రయులకు శాపంగా మారిందన్నారు. 2014-19 టిడిపి ప్రభుత్వ హయాంలో బుడమేరు సామర్థ్యం 15 వేల క్యూసెక్కుల నుంచి 35వేలకు పెంచేలా 464 కోట్లతో టెండర్లు అప్పగించి 80శాతం పనులు పూర్తి చేశామన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మిగిలిన 206 కోట్ల పనులకు సంబంధించి అరబస్తా సిమెంట్ గాని, ఐదు రూపాయలు పని గాని వేసుకోలేదన్నారు. దీనిఫలితంగానే 50 వేల క్యూసెక్కుల వరద నీరు రావడంతో మూడు చోట్ల గండ్లు, గట్టు పైనుంచి ప్రవహించి విజయవాడ ముంపు గురైందన్నారు.గత టీడీపీ హయాంలో పిలిచిన బుడమేరుకు సంబంధించి, ఎనికేపాడు యూటీ నుండి కొల్లేరు వరకూ వెళ్లే ఛానల్ విస్తరణ పనులకు సంభం దించిన టెం డర్లను కూడా వైసిపి ప్రభుత్వం రద్దు చేసి ందన్నారు. గతంలో వారు చేసిన తప్పులు పునరావృత్తం కాకుండా రెవిన్యూ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఇరిగేషన్ శాఖలు కలిసి ఇప్పటికే నాలుగుసార్లు సమీక్షలు చేసి భవిష్యత్ ప్రణాళికను సిద్దం చేస్తున్నామని మంత్రి రామానాయుడు తెలిపారు. ఓల్డ్ ఛానల్ ప్రక్షాళన పనులకు సంబంధించి ఆక్రమణలో ఉన్న 6వేల కుటుంబాల ఇళ్ళ దారులకు టిడ్కో గృహాలు మాదిరిగా ఇళ్ళు నిర్మాణాలు నిర్మించాలనే ప్రతిపాదన ఉందన్నారు. బుడమేరు వాగు, ఓల్డ్ ఛానల్ డైవర్షన్‌కు కేంద్ర ప్రభుత్వ సాయం తీసుకుంటామని మంత్రి రామానాయుడు తెలిపారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**◆ గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుందని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం నియోజకర్గం ఉంగుటూరు మండలం ఆత్కూర్ గ్రామానికి చెందిన మస్తాన్ వలికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.1,13,265/- సీఎంఆర్ఎఫ్ చెక్కును అలానే గన్నవరం మండలం సూరంపల్లికి చెందిన కొప్పుల సుశీలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.2,00,000 చెక్కును భదిత కుటుంబ సభ్యులకు బుధవారం గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు . ఆపదలో ఉన్న ఎన్నో కుటుంబాలను సీఎం సహాయ నిధి ఆపద్బంధువునిగా ఆదుకుంటుందని ఆయన తెలిపారు. మానవతా దృక్పథంతో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ముఖ్య మంత్రి చంద్రబాబు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు. బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్‌ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# నేచురల్ ఫార్మింగ్‌లో ఏపి దేశంలోనే నెంబర్‌వన్




**◆ లాభసాటి వ్యవసాయానికి ప్రకృతి వ్యవసాయం ఒక్కటే మార్గం**

**◆ ఎ.పి.ఎస్.వో.పి.సి.ఎ ఛైర్మన్‌గా శావల దేవదత్తు పమాణస్వీకారం**

**◆ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**

తిరుపూరు (చైతన్యరథం): ఏపి స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ (ఎ.పి.ఎస్.వో.పి.సి.ఎ) కార్పొరేషన్ కొత్తగా ఏర్పడిందని, రాబోయే కాలంలో ఈ కార్పొరేషన్‌కి ప్రాధాన్యత పెరగనుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు. దేశంలోనే మన రాష్ట్రం నేచురల్ ఫార్మింగ్‌లో మొదటి స్థానంలో ఏపీ ఉందని, ఇతర రాష్ట్రాలకు సలహాలు, సూచనలు ఇచ్చే స్థాయిలో రాష్ట్రంలో నేచురల్ ఫార్మింగ్ జరగడం అభినందనీయమన్నారు. ఈ కార్పొరేషన్ ఇచ్చే ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేట్ మీదే మొత్తం ఆధారపడి ఉంటుందన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శావల దేవదత్తు ఏపి స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారమహోత్సవ కార్యక్రమం బుధవారం గుంటూరులోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. శావల దేవదత్తు ప్రమాణ స్వీకారం అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... రైతులకు వ్యవసాయం లాభసాటిగా మారాలంటే నేచురల్ ఫార్మింగ్ ఒకటే మార్గం అన్నారు. రైతులందరూ వ్యవసాయ రంగంలో వచ్చిన కొత్త విధానాలు, కొత్త పద్ధతులు నేర్చుకోవాలని.. అలాగే సెంట్రల్ గవర్నమెంట్ ఎన్నో సబ్సీడీలు ఇస్తుందని, వాటిని ఉపయోగించుకునే విధంగా రైతులకి అవగాహన పెంచి ముందుకి తీసుకువెళ్లాలని శావల దేవదత్తుకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరువూరుకు రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలి

అసెంబ్లీ సమావేశంలో తిరువూరుకి రైలు మార్గం ఏర్పాటు చేయాలని తిరువూరుకి చుట్టుపక్కల ప్రధాన నగరాలకు రైలు మార్గాలు ఉన్నాయని అమరావతి నుండి తిరువూరు మీదుగా నూతన రైలు మార్గం తిరువూరు మెయిన్ సిటీకి రైలు వచ్చేలా రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీ సమావేశంలో స్పీకర్‌ని శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు కోరారు.



# రూ.100తో రూ.5 లక్షల బీమా !

**◆ ప్రతిఒక్కరూ టీడీపీ సభ్యత్వం తీసుకోవాలి కన్నా నాగరాజు**



సత్తెనపల్లి (చైతన్యరథం): రూ.100తో రూ.5 లక్షల ప్రమాద బీమా లభిస్తుందని, సహజ మరణానికి సైతం రూ. 10 వేలు ఆర్థిక సాయం పార్టీ అందిస్తుందని, టీడీపీ సభ్యత్వం ప్రతి ఒక్కరూ తప్ప నిసరిగా తీసుకోవాలని నియో జకవర్గ టీడీపీ యువనేత, గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగారాజు వెల్ల డించారు. బుధవారం సత్తెనపల్లి మండలం బృగుబండ గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల, గ్రామ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులైన కార్యకర్తలారా! తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రూ.10 లక్షల బీమాతో పాటు కార్యకర్తల కుటుంబ సభ్యులకు విద్యా, ఉద్యోగ, వైద్య సహాయం అందుతుందన్నారు. దేశంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ఘన చరిత్ర మన తెలుగుదేశం పార్టీదేనని, ప్రతిఒక్కరూ ఈ సభ్యత్వాన్ని తీసుకుని జిల్లాలోనే నియోజకవర్గాన్ని ప్రదమస్థానంలో నిలపాలని కన్నా నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రూ.5 లక్షలు చెల్లించి సభ్యత్వాలు తీసుకున్న ఒకే కుటుంబ సభ్యులు

**◆ అభినందించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు**



విజయవాడ (చైతన్యరథం): భారత దేశంలో జాతీయ రాష్ట్ర స్థాయిల్లో అనేక పార్టీలు ఉన్నాయని, వాటిల్లో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు నిర్వహించి నాయకత్వాన్ని ఎన్నుకునే పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీయేనని శాసనసభ్యులు గద్దె రామమోహన్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం 7వ డివిజన్ మొగలరాజపురం శాంతినగర్ ప్రాంతంలో జి.వి.ఎస్. శర్మ కుటుంబ సభ్యులు ఐదుగురు రూ.5 లక్షలు చెల్లించి తెలుగుదేశం పార్టీ జీవితకాల సభ్యత్వాన్ని, గద్దె రామమోహన్ మరియు గద్దె క్రాంతికుమార్ చేతుల మీదగా తీసుకున్నారు. శాసనసభ్యులు గద్దె రామమోహన్ వారింటికి స్వయంగా వెళ్లి ఆన్‌'లైన్'లోని టీడీపీ వెబ్‌సైటు ద్వారా వారికి సభ్యత్వ కార్డులను అందజేశారు. సభ్యత్వం తీసుకున్న వారికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని గద్దె రామమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా జి.వి.ఎస్. శర్మ మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులందరూ తెలుగుదేశం పార్టీ జీవిత కాల సభ్యత్వం తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు.

# కొండపల్లి సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్

**◆ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడం కోసం మళ్ళీ టెండర్లు పిలవాలని వినతి**



కొండపల్లి (చైతన్యరథం): కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు సమస్యలపై మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు తన స్వరాన్ని వినిపించారు. ఏపీ అసెంబ్లీలో జీరో అవర్‌లో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణకి అసెంబ్లీలో కొండపల్లి మున్సిపాలిటీలోని పలు సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లా డుతూ... మైలవరం నియోజ కవర్గంలో ఉన్న ఒకే ఒక మున్సిపాలిటీ కొండపల్లి మున్సి పాలిటీ అని, 2020 డిసెంబర్లో మున్సిపాలిటీని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో నివసిస్తున్న ప్రజల సంఖ్యకు అనుగుణంగా, వారికి సేవలు అందించడానికి, వివిధ విభాగాల్లో పని చేయడానికి ఉద్యోగస్తులు, పారిశుద్ధ్య సిబ్బంది లేరన్నారు. కొండపల్లి మున్సిపాలిటీకి నిధుల కొరత కూడా ఉందన్నారు. దీని కారణంగా రకరకాల సమస్యలు ఉత్పన్నమవుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే కొండపల్లి మున్సి పాలిటీ ఛైర్మన్ ఎన్నిక కూడా కోర్టు వివాదాల కారణంగా నిలిచిపోయిందన్నారు. కోర్టు వివాదాలు కూడా ముగిసిపోయి ఇప్పటికి నాలుగు నెలల సమయం గడిచిందన్నారు. తక్షణమే ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తే పరిపాలన సౌలభ్యం కలుగు తుందన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో రూ.55 కోట్లతో ఇంటింటికీ నీటికుళాయి కూడా అమృత్ పథకం కింద గత ప్రభుత్వంలో టెండర్లు పిలిచి, తర్వాత రద్దు చేశారన్నారు. దయచేసి కొండపల్లి మున్సిపాలిటీలో ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడం కోసం తక్షణమే మళ్ళీ టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# జనరిక్ మందుల వాడకాన్ని పెంచాలి : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

జగ్గయ్యపేట (చైతన్యరథం): పేదవాడి ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ఎప్పుడూ ముందు చూపుతో ఉంటుందని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతూ ప్రభుత్వం అందించే జనరిక్ మెడిసిన్, బ్రాండెడ్ మెడిసిన్‌లు ఒకే రకమైన మెడిసిన్ కలిగి ఉన్నప్పటికీ అవగాహన లేకపోవడంతో ప్రజలు బ్రాండెడ్ మెడిసిన్ వైపు మొగ్గు ఎక్కువ చూపుతున్నారని అన్నారు. దుకాణాదారులు కూడా జనరిక్ మెడిసిన్‌ను ప్రజలకు అందించడంలో ఆసక్తి చూపడం లేదన్నారు. బ్రాండెడ్ మందుల వాడకం విషయంతో పోల్చుకుంటే జనరిక్ మందుల వాడకం చాలా తక్కువగా ఉందని, జనరిక్ మందుల వాడకం విషయంపై ప్రభుత్వం అవగాహన కల్పించాలని వాటి వాడకం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



# గూడూరు మున్సిపాలిటీలో సిబ్బంది కొరత

**- రీజనల్ డైరెక్టర్‌తో చర్చించిన ఎమ్మెల్యే పాశం సునీల్**



గూడూరు, చైతన్యరథం : గూడూరు మున్సిపాలిటీని సిబ్బంది కొరత ఇబ్బంది పెడుతోంది. అన్ని విభాగాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా గుంటూరు లోని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్‌ను వారి కార్యాలయంలో కలిశారు. గూడూరు మునిసిపాలిటీ సిబ్బంది కొరత ఉందని, డిప్యూటేషన్ మీద లేదా రెగ్యులర్ సిబ్బందిని నియమించాలని కోరారు. దీనిపై ఆర్డీ సానుకూలంగా స్పందించారు. త్వరలోను సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

# కుప్పంలో ప్రజాదర్బార్




కుప్పం (చైతన్యరథం): మన పంచాయతీ వద్దకు-మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం కుప్పం నియోజకవర్గ పరిధిలోని రామకుప్పం మండలం, బంధార్లపల్లి పంచాయతీలో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ(కడ) ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పీఎస్ మునిరత్నం, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు మాట్లాడుతూ, పంచాయతీలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టనున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం, ప్రజలు నుండి దాదాపుగా 500 అర్జీలు స్వీకరించారు. అనంతరం ప్రజలనుండి వచ్చిన పలు అర్జీలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో 26 ప్రభుత్వ శాఖల క్షేత్ర స్థాయి, మండల, డివిజన్ స్థాయి అధికారులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు శాంతారామ్, ఏఎంసి మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, రామకుప్పం మండల టీడీపీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు మునుస్వామి, రఫీ, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, మహిళా అధ్యక్షురాలు అనసూయ, యూనిట్ ఇన్చార్జిలు, తెలుగు యువత, ఐటీడిపి, పంచాయతీ పార్టీ అధ్యక్షుడు, రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# 48 గంటల్లో కల్వర్టు పునర్నిర్మాణం!

**అవధులు దాటిన గ్రామస్తుల ఆనందం**

**- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి**



సర్వేపల్లి (చైతన్యరథం) : ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అక్కంపేట - కురిచర్లపాడు మధ్య రోడ్డు కల్వర్టు కూలిపోయి గ్రామస్థులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంటనే సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. గ్రామస్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక నాయకుల సహకారంతో, అధికారుల స్పందనతో 48 గంటల లోపే కల్వర్టు పునర్నిర్మాణ పనులు పూర్తి చేసి రోడ్డును మామూలు స్థితికి తీసుకువచ్చారు. ఇప్పుడు అక్కంపేట - కురిచర్లపాడు రోడ్డుపై ప్రయాణించే వారి ఆనందానికి అవధుల్లేవు. ఈ వేగవంతమైన చర్యకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సోమిరెడ్డి రాజ గోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించండి

**- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



అమరావతి (చైతన్యరథం) : జల జీవన్ మిషన్ సహకారంతో నెల్లూరు జిల్లాలో ప్రజల తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం ఆమె సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్‌శాఖమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు కితాబునిచ్చారు.

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పల్లెటూళ్లకు పూర్వ వైభవం తెచ్చే దిశగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణకు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రభుత్వ 50 శాతం కాంట్రిబ్యూషన్ జమ చేయనందున గ్రామీణ ప్రాంతాలకు సురక్షిత తాగునీరు అందించే కేంద్ర ప్రభుత్వ పథకం "జల్ జీవన్ మిషన్" పూర్తిగా సద్వినియోగం చేయలేకపోయారన్నారు. పంచాయతీ రాజ్ శాఖ పర్యవేక్షణలో అమలయ్యే జల్ జీవన్ మిషన్ పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రంలో ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందుతుందని చెప్పారు.

పెన్నానది పరివాహక ప్రాంతం కావడంతో కోవూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు లేవు అని అనుకోవద్దని, పాతకాలం నాటి వాటర్ పైపుల లీకేజీల కారణంగా నీటి సరఫరా సవ్యంగా జరగడం లేదని అన్నారు. పైపుల లీకేజీల కారణంగా కలుషిత జలాలు తాగునీటిలో కలుస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. "జల్ జీవన్ ' పథకం ద్వారా తుప్పు పట్టిన వాటర్ పైప్ లైన్స్ రీప్లేస్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కోవూరు నియోజకవర్గంలో "జల్ జీవన్ మిషన్" ద్వారా మంజూరైన తాగునీటి పథకాలకు రీటెండర్లు నిర్వహించి సత్వరమే పనులు చేపట్టేలా చొరవ చూపాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని కనిగిరి రిజర్వాయర్ సమీపంలో పవ్వేరు గ్రామం వద్ద ఆరు గ్రామాలకు తాగునీరు అందించడం కోసం 9 కోట్ల వ్యయంతో నిర్మించిన పైలెట్ ప్రాజెక్టు వాటర్ స్కీమ్ నిర్మాణం పూర్తయినా ఇంకా వినియోగంలోనికి రాకపోవడాన్ని ప్రస్తావించారు. జరుగుతున్న జాప్యానికి కారణాలు తెలియజేయాలని కోరారు.

# అసెంబ్లీలో ఉదయగిరి సమస్యలు



ఉదయగిరి, చైతన్యరథం : అసెంబ్లీ సమావేశాలలో ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ్యులు కాకర్ల సురేష్ అత్యంత వెనుకబడిన వారి సమస్యలను ప్రస్తావించారు స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు దాటుతున్నా తమ నియోజకవర్గంలో ఇప్పటికి సొంత స్థిర నివాసాలు లేక అత్యంత వెనుక బడిన కులాల వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో చిన్నచిన్న డేరాలు వేసుకుని కాల వెళ్లబుచ్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన నియోజకవర్గ పర్యటన సందర్భంగా బాధితుల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. కొండాపుర కలిగిరి మండలాల పర్యటనలో స్థానికుల ద్వారా సమస్యలు తెలుసుకున్నారు. సార్ ఇప్పటికీ మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాస్ కులాల వారికి స్థిర నివాసాలు లేవు చిన్న చిన్న పూరిల్లులు చిన్న చిన్న దేరా పట్టలు పైన వేసుకుని జీవనం సాగిస్తున్నారు ఎమ్మెల్యే ప్రత్యక్షంగా చూసి చలించి పోయారు. ఖచ్చితంగా న్యాయం చేస్తానని బాధితులకు హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించినందుకు తమకు చాలా సంతోషంగా ఉందని, నెల్లూరు జిల్లా పూసల సంఘం కన్వీనర్ కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్త రోడ్లతో తీరప్రాంతానికి మేలు

**- గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ వెల్లడి**



గూడూరు, (చైతన్యరథం) : టీడీపీ ప్రభుతం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఐదేళ్ళ గ్రహణం వీడి మహర్దశ మొదలైందని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ వెల్లడించారు. మొదటి ఐదు నెలలోనే సమస్యలను గుర్తించి పరిష్కారానికి ప్రణాళిక రూపొందించి అమలు చేస్తోన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వానికి నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారన్నారు. రోడ్ల నిర్మాణం వల్ల తీరప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వెల్లడించారు.

నియోజకవర్గం తీరప్రాంతాల అభివృద్ధి కోసం నాలుగు కోట్ల 14 లక్షలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, ఇన్‌చార్జ్ మినిస్టర్ అనగాని సత్యప్రసాద్‌కు గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. తీరప్రాంతాలైన చిల్లకూరు మండలం తమ్మినపట్నం పంచాయతీ గుమ్మలదిబ్బ నుండి బీచ్ వరకు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం 3 కోట్ల 11 లక్షలు మంజూరు చేసింది. వాకాడు మండలం జమీన్ కొత్తపాలెం పంచాయతీ తూపిలిపాలెం గ్రామం నుండి బీచ్ వరకు రోడ్డు నిర్మాణానికి 66 లక్షల రూపాయలు మంజూరు చేశారు. వాకాడు మండలం దుగరాజపట్నం పంచాయతీ కొండూరు పాలెం గ్రామం నుండి బీచ్ రోడ్డుకు 37 లక్షలు మంజూరు చేశారు. ఈ రోడ్ల నిర్మాణంతో తీరప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

# నెల్లూరు రూరల్‌లో పరుగులు తీస్తున్న అభివృద్ధి


**- టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి**



నెల్లూరు రూరల్ (చైతన్యరథం) : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ తుమ్మల లేఅవుట్‌లో 30 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ బత్తల మంజుల, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ అభివృద్ధిలో దూసుకుపోతోందని గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. విలీన గ్రామాల అభివృద్ధికి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. రాబోయే రోజుల్లో మంత్రి నారాయణ సహకారంతో విలీన గ్రామాల అభివృద్ధికి ఒక్కో డివిజన్‌కు కోటి రూపాయల నిధులను కేటాయించారని తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా నిలపడమే లక్ష్యంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి మన్నేపల్లి రఘు, మాజీ ఏ.ఎం.సీ. చైర్మన్ కూకటి హరిబాబు యాదవ్, టిడిపి నాయకులు బత్తల కృష్ణ, పల్నాటి మస్తాన్ నాయుడు, అమ్మినేని ప్రసాద్ నాయుడు, మహేశ్వరన్, ఖాదర్ భాష, ఆషిక్ అలీఖాన్, కమాలుద్దీన్, టీ.వీ.ఎస్. కమల్, నాయిబ్ రసూల్, ఓబుల్ రాజు, సుబ్బారావు, సురేష్, గౌస్ బాషా, పద్మయ నాయుడు, సాయి, గంగాధర్, గడుపర్తి ప్రసాద్ నాయుడు, సుధా, పెంచలయ్య, శంకరయ్య, నరసింహ రాజు, షఫీ, సెల్వ కుమార్, శివ, కరీమా, అనిల్, మాణికల, షణ్ముగం, రమేష్ , త్యాగరాజన్, సతీష్ సాంబయ్య, హరిబాబు, దశయ్య నాయుడు, సారథి, లక్ష్మణ, సుధాకర్ నాయుడు, కర్నాల రమేష్, సతీష్, ఫయాజ్, బత్తల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# జాకీ పరిశ్రమను మళ్లీ తీసుకురండి

- 10 వేల మందికి ఉపాధి లభిస్తుంది
- అసెంబ్లీలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి
- పరిటాల శ్రీరామ్‌తో కలసి మంత్రులకు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే సునీత

అమరావతి, చైతన్యరథం: రాప్తాడు నియోజకవర్గ ప్రజల వాణిని ఎమ్మెల్యే పరిటాల సునీత బుధవారం అసెంబ్లీలో వినిపించారు. అసెంబ్లీలో జాకీ పరిశ్రమ తెలంగాణకు తరలిపోయిన అంశం గురించి ప్రస్తావించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో జాకీ సంస్థ రాప్తాడు సమీపంలో పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందన్నారు. 2017లో పరిశ్రమ ఏర్పాటు కోసం 27 ఎకరాలను ఏపీఐఐసీ ద్వారా సేకరణకు ఉత్తర్వులు ఇచ్చినట్లు గుర్తు చేశారు. 129 కోట్లు పెట్టుబడి పెట్టి ఏటా 32.4 మిలియన్ల దుస్తులను తయారుచేసే పరిశ్రమ పనులు కూడా 2018లో ప్రారంభించారన్నారు. ప్రహరీగోడ నిర్మాణం పూర్తిచేసి.. మిషనరీలను కూడా తీసుకొచ్చిన సమయంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఆ సమయంలో అప్పటి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, అతని సోదరులు పరిశ్రమ యాజమాన్యం నుంచి రూ.15 కోట్లు డిమాండ్ చేశారన్నారు. దీంతో పరిశ్రమ తెలంగాణకు తరలిపోయిందన్నారు.

ఈ పరిశ్రమ వలన సుమారు 6వేల మందికి ప్రత్యక్షంగా 4వేల మందికి పరోక్షంగా మొత్తం 10వేల మంది ఉపాధి కల్పించే అవకాశాన్ని కోల్పోయామన్నారు. జాకీ పరిశ్రమ మళ్లీ ప్రారంభించాలని తెలుగుదేశం పార్టీతో పాటు సీపీఐ నాయకులు కూడా చలో జాకీ పరిశ్రమ కార్యక్రమాన్ని నిర్వహిస్తే.. పోలీసుల చేత అక్రమంగా అరెస్టులు చేయించారన్నారు. ప్రకాష్‌రెడ్డి ప్రోద్బలంతో 40మంది టీడీపీ, సీపీఐ నాయకులపై అక్రమంగా కేసులు పెట్టించారన్నారు. ఇందులో తనతో పాటు పరిటాల శ్రీరామ్, సీపీఐ రామకృష్ణలు కూడా ఉన్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఆరోజు ఎన్ని ప్రయత్నాలు చేసినా జాకీని తిరిగి తీసుకొచ్చే ప్రయత్నం చేయకపోగా.. వేరే గార్మెంట్స్ పరిశ్రమలు తీసుకొస్తామని ప్రగల్భాలు పలికారన్నారు.

కానీ నేటికీ ఆ భూముల్లో ఒక్క పరిశ్రమ కూడా రాని కారణంగా వృథాగా ఉన్నాయన్నారు. అందుకే చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయిన నేపథ్యంలో గతంలో ఇచ్చిన ప్రోత్సాహకాలు కొనసాగిస్తూ.. జాకీ పరిశ్రమ తిరిగి వచ్చేలా చూడాలన్నారు. ప్రస్తుతం రాప్తాడు సమీపంలో విలువైన భూములు అందుబాటులో ఉన్నాయని.. అందువల్ల జాకీ పరిశ్రమ వస్తే 10వేల మందికి ఉపాధి కల్పుతుందన్నారు. జాకీ పరిశ్రమ రాని పక్షంలో మరేవైనా ఇలాంటి పరిశ్రమలే తీసుకురావాలని ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. సభ అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో పరిటాల శ్రీరామ్‌తో కలసి భారీ, చిన్నతరహా పరిశ్రమల శాఖల మంత్రులు టి.జి. భరత్, కొండపల్లి శ్రీనివాస్‌కు జాకీ పరిశ్రమను తిరిగి రప్పించాలని పరిటాల సునీత వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై మంత్రులు స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిశ్రమలు నెలకొల్పడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పుట్టపర్తిలో క్రీడా స్టేడియం ఏర్పాటు చేయండి

- అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



అమరావతి, చైతన్యరథం: ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో అంతర్జాతీయ స్థాయి క్రీడా స్టేడియం ఏర్పాటు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో బుధవారం సత్యసాయి జిల్లా పుట్టపర్తి క్రీడాకారుల సమస్యలపై ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంలో క్రీడలపై ఎంతో ఆసక్తి ఉన్న ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో క్రీడాకారులకు కొదవలేదు కానీ క్రీడా మైదానం లేక పలువురు క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో హాకీ, ఫుట్‌బాల్, వాలీబాల్, కోకో , కబడ్డీ, క్రికెట్, టెన్నిస్‌తోపాటు వివిధ క్రీడా రంగాల్లో ఎంతోమంది యువతీ యువకులు రాష్ట్ర, దేశ స్థాయి పోటీల్లో రాణిస్తున్నారని ఎమ్మెల్యే సభ ద్వారా ప్రభుత్వానికి విన్నవించారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో క్రీడా మైదానం లేక క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారిని ప్రోత్సహించేందుకు క్రీడా స్టేడియాన్ని ఏర్పాటు చేస్తే మరెంతో మంది క్రీడాకారులు తయారవుతారని ప్రభుత్వానికి వెల్లడించారు. యువతీ యువకులను వివిధ క్రీడల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ప్రభుత్వం ప్రత్యేకంగా ఏమైనా చర్యలు తీసుకొనే అవకాశం ఉందా అని సంబంధిత మంత్రిని అడిగారు. అదేవిధంగా సాధారణ ప్రభుత్వ పోలీస్ ఉద్యోగ నియమకాల్లోనే కాకుండా ఇతర ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ప్రభుత్వం క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ ప్రకారం వీరికి ఉద్యోగ నియామకాల్లో ఎంత కోటా అమలు చేస్తున్నారో తెలపాలని సభ ద్వారా కోరారు. దేశ, రాష్ట్రస్థాయిలో క్రీడ పోటీల్లో రాణించి పతకాలు సాధించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎలాంటి సౌకర్యాలు, నగదు ప్రోత్సాహాన్ని కల్పిస్తున్నారో వాటి వివరాలను సభ ద్వారా తెలపాలని సంబంధిత మంత్రిని కోరారు. మంచి క్రీడాకారులను తయారు చేయాలంటే వారికి అత్యుత్తమ శిక్షణ ఇవ్వాల్సి ఉందన్నారు. ముఖ్యంగా ఇలాంటి శిక్షణ ఇచ్చే శిక్షకులు నేతాజీ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్‌లో ఒక సంవత్సరం పాటు శిక్షణ పొంది ఉండాలన్నారు. అలాంటిది రాష్ట్రంలో పనిచేసే చాలామంది శిక్షణ ఇచ్చే వారు కేవలం 6 వారాలు మాత్రమే శిక్షణ పొంది ఉద్యోగంలో చేరుతున్నారని తెలిపారు. సామర్థ్యం కలిగిన ప్రమాణాలతో శిక్షణ తీసుకొని నైపుణ్యం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్ఐఎస్ ట్రైనింగ్ సెంటర్లో ఇలాంటి వారికి ప్రభుత్వమే అన్ని ఖర్చులూ భరించి అండగా నిలిచి శిక్షణ ఇచ్చే అవకాశాలు ఉన్నాయా అని ఎమ్మెల్యే అడిగారు. అదేవిధంగా రాష్ట్రంలో వివిధ రంగాల్లో 30 సంవత్సరాలుగా క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న వారిని గుర్తించి అలాంటి వారిని ఈ ప్రభుత్వం ఉద్యోగ క్రమబద్ధీకరణ చేసే అవకాశాలు ఏమైనా ఉన్నాయా అని సభ ద్వారా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి కోరారు.



అనంతపురంలో హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బి.కె.పార్థసారథిని మర్యాదపూర్వకంగా కలసిన శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ మైనారిటీ సెల్ ప్రధానకార్యదర్శి నాగూరు హుస్సేన్, ధర్మవరం నియోజకవర్గ ముస్లింలు

# తిరుమలలో దుకాణాల లైసెన్సుల డిజిటలైజేషన్


## అనధికార వ్యాపారాలు చేసే వారిపై కఠినచర్యలు : టీటీడీ అదనపు ఈవో వెంకయ్యచౌదరి వెల్లడి

తిరుమల (చైతన్యరథం): టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి బుధవారం సాయంత్రం తిరుమలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంబీ రోడ్డులోని అన్నపూర్ణ హోటల్ భవనాన్ని పరిశీలించారు.

అనంతరం దుకాణాల లైసెన్సులను స్వయంగా తనిఖీ చేశారు. ఒక టీ దుకాణంలో టీ తాగి ధరలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఈవో మీడియాతో మాట్లాడుతూ అన్నపూర్ణ హోటల్ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో పరిశీలించడం జరిగిందన్నారు.

ఇంజినీరింగ్ అధికారుల నివేదిక ఆధారంగా భవనంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

ఒకే లైసెన్సుతో రెండు, మూడు ప్రాంతాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. లైసెన్స్‌లను డిజిటలైజేషన్ చేసి దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు. తిరుమలలో అనధికారికంగా వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఆశాజ్యోతి, ఎలక్ట్రికల్ డీఈ ఎన్.చంద్రశేఖర్, వీజీవో సురేంద్ర, రెవెన్యూ ఏఈవో నారాయణ చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లలో ఎన్డీయే వైపే ఓటర్ల మొగ్గు!

## ◆ఎగ్జిట్ పోల్స్ అంచనాలివే..



ముంబై: మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ బుధవారం ముగిసింది. రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ కూటమి వైపే ఓటర్లు మొగ్గుచూపారని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గానూ 145 మ్యాజిక్ ఫిగర్ దక్కిన పార్టీకి అధికారం దక్కనుంది. అయితే 182 స్థానాలతో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి అతి పెద్ద పార్టీగా అవతరించనుందని తెలిపింది. శివసేన (ఏక్‌నాథ్‌షిండే) పార్టీ 42-61 స్థానాలు, ఎన్సీపీ అజిత్ పవార్ 14-25 స్థానాలు సాధించే అవకాశం ఉంది. ఇక కాంగ్రెస్ పార్టీ 24-44 స్థానాలు, శివసేన (యూబీటీ) 21-36 స్థానాలు, ఎన్సీపీ (శరద్‌పవార్) 28-41 స్థానాల్లో విజయం సాధించే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వే అంచనా వేసింది.

**మహారాష్ట్ర**

**-పీపుల్స్ పల్స్ మహాయుతి-182, ఎంవీఏ- 87, ఇతరులకు 8 స్థానాలు**

**-సీఎన్ఎన్-న్యూస్18 మహాయుతి- 154, ఎంవీఏ-128, ఇతరులు 6**

**-మాట్రిజ్ మహాయుతి- 150-170, ఎంవీఏ- 110-190, ఇతరులు 8-10**

**-పీ-మార్క్ మహాయుతి- 137-157, ఎంవీఏ- 136-140, ఇతరులు 2-8**

**-లోక్ హీ మరాఠీ: మహాయుతి- 128-142, ఎంవీఏ- 125-140, ఇతరులు 18-23**

**ఝార్ఖండ్**

**-పీపుల్స్ పల్స్: ఎన్డీయే 46-56, ఇండియా కూటమి 24-57, ఇతరులు 6-10**

**-మాట్రిజ్ ఎన్డీయే 42-47, ఇండియా కూటమి 25-30, ఇతరులు 1-4**

**-టైమ్స్ నౌ-జేవీసీ: ఎన్డీయే 40-44, ఇండియా కూటమి 20-40, ఇతరులు 1-1**

మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలుండగా.. మెజార్టీ మార్కు 145, అధికారంలో ఉన్న మహాయుతిలోని బీజేపీ 148, శివసేన 81, ఎన్సీపీ 50 స్థానాల్లో పోటీ చేశాయి. విపక్ష ఎంవీఏలోని కాంగ్రెస్ 101, శివసేన 95, ఎన్సీపీ (ఎస్‌పి) 86 సీట్లలో పోటీ చేయగా.. బీఎస్పీ 237 చోట్ల, ఎంఐఎం 17 స్థానాల్లో పోటీ చేశాయి.

ఝార్ఖండ్ మొత్తం 81 స్థానాలుండగా మెజార్టీ మార్కు 41. బీజేపీ 68, ఏజేఎస్‌యు 10, జేడీయూ రెండు, లోక్ జనశక్తి(రామ్విలాస్) పార్టీ ఒకచోట పోటీ చేశాయి. విపక్ష కూటమి తరఫున జేఎంఎం 43, కాంగ్రెస్ 30, ఆర్జేడీ 6, సీపీఐ(ఎంఎల్) నాలుగుచోట్ల పోటీ చేశాయి.

# మహారాష్ట్ర, జార్ఖండ్‌లలో ముగిసిన పోలింగ్



మహారాష్ట్ర, జార్ఖండ్‌లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ బుధవారం సాయంత్రం 6 గంటలతో ముగిసింది. జార్ఖండ్‌లో తుదివిడత పోలింగ్ జరుగగా, మహారాష్ట్రలో ఒకే విడతలో ఎన్నికలు జరిగాయి. రెండు రాష్ట్రాల్లో పోలింగ్ ఉదయం 7 గంటలకు మొదలు కాగా, మహారాష్ట్రలో సాయంత్రం 6 గంటలతో, జార్ఖండ్‌లో సాయంత్రం 5 గంటలతో ముగిసింది. అప్పటి వరకూ జరిగిన పోలింగ్ శాతం ప్రకారం మహారాష్ట్రలో 58.22 శాతం, జార్ఖండ్‌లో 67.59 శాతం పోలింగ్ నమోదైంది. అయితే, క్యూలలో నిలబడిన వారికి ఓటింగ్‌కు అవకాశం ఇవ్వడంతో పోలింగ్ శాతం స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది.

### ఓటేసిన సెలబ్రిటీలు

మహారాష్ట్రలో 288 అసెంబ్లీ స్థానాలకు బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో సెలబ్రిటీలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. సినీ తారలు, ప్రముఖ క్రికెటర్లు, నేతలు క్యూ లైన్‌లో నిల్చొని ఓటు వేశారు. మేం ఓటేశాం.. మీరు మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. 'పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చక్కగా ఉన్నాయి. సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ప్రతిఒక్కరు ఓటు వేయండి. అన్నింటికన్నా ముఖ్య విషయం ఓటు వేయడం అని' బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్ కోరారు. మాధురీ దీక్షిత్, రకుల్ ప్రీత్ సింగ్, జాకీ భగ్నానీ, అర్జున్ కపూర్, ప్రేమ్ చోప్రా, సింగర్ కైలాశ్ ఖేర్, సునీల్‌శెట్టి, రితేశ్ దేశ్‌ముఖ్, జెనీలియా, సైఫ్ అలీఖాన్, కరీనా కపూర్ ఖాన్, పూనమ్ ధిల్లాన్, జునైద్ ఖాన్, జావెద్ అక్తర్, మనీశ్ మల్హోత్ర, సింగర్ శంకర్ మహదేవన్, డైరెక్టర్ రోహిత్ శెట్టి తదితరులు ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు తమ విలువైన ఓటు హక్కు వినియోగించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

### కుటుంబంతో కలిసి ఓటేసిన ముకేశ్ అంబానీ

రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ముంబైలోని ఓ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. తన కుమారులు ఆకాశ్ అంబానీ, అనంత్ అంబానీ, కోడలు శ్లోకా మెహతాతో కలిసి ఓటు వేశారు.

మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగగా, 4,136 మంది అభ్యర్థులు పోటీ చేశారు. మహాయుతి కూటమిలో భాగంగా బీజేపీ 149, ఏక్‌నాథ్ షిండే శివసేన 81, అజిత్ పవార్ సారథ్యంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ 59 స్థానాల్లో పోటీ చేసింది. విపక్ష మహా వికాస్ అఘాడిలో కాంగ్రెస్ 101 సీట్లకు, ఉద్ధవ్ థాకరే సారథ్యంలోని శివసేన (యూబీటీ) 95 స్థానాలకు, ఎన్సీపీ (శరద్ పవార్) 86 స్థానాలకు పోటీ చేసింది.

జార్ఖండ్‌లో జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం)-కాంగ్రెస్-ఆర్జేడీ కూటమి తిరిగి అధికారంలోకి వస్తామని ఆశిస్తుండగా, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి ఈసారి విజయం తమదేనని ధీమాగా ఉంది. జార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు గాను ఇండియా కూటమి భాగస్వాములైన జేఎంఎం 43 సీట్లలో, కాంగ్రెస్ 30 సీట్లలో ఆర్జేడీ 6, సీపీఐ(ఎంఎల్) ఒక స్థానంలో పోటీ చేసింది. జార్ఖండ్, మహారాష్ట్రతో పాటు, 15 స్థానాల్లో అసెంబ్లీ ఉప ఎన్నికల పోలింగ్ కూడా జరిగింది. ఉత్తరప్రదేశ్, పంజాబ్, కేరళ, ఉత్తరాఖండ్‌లో ఈ ఉప ఎన్నికలు జరిగాయి. 14 స్థానాల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం 5 గంటలతో ముగిసింది. ఉత్తరప్రదేశ్‌లోని కేదార్‌నాథ్‌లో ఉదయం 8 గంటలకు పోలింగ్ మొదలై సాయంత్రం 6 గంటలకు ముగిసింది.

# ఏడుగురు పోలీసులపై ఈసీ సస్పెన్షన్ వేటు

లక్నో: ఎన్నికల మార్గదర్శకాలు ఉల్లంఘించిన పలువురు పోలీస్ అధికారులు, సిబ్బందిని సస్పెండ్ చేయాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది. ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలకు సూచించింది. ఉత్తరప్రదేశ్ కాన్పూర్‌లోని సిసమావు అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక నేపథ్యంలో బుధవారం పోలింగ్ జరిగింది. కాగా, ఎన్నికల విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు ఓటర్లను వేధిస్తున్నారని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. చట్టవిరుద్ధంగా ఓటరు కార్డులు, ఆధార్ ఐడీలను తనిఖీ చేస్తున్న పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈసీకి ఫిర్యాదు చేయడంతోపాటు వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీంతో ఈ ఆరోపణలపై ఈసీ స్పందించింది. ఎన్నికల మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులపై చర్యలు చేపట్టింది. ఎన్నికల విధుల్లో మోహరించిన పోలీసుల్లో ఆరోపణలు వచ్చిన వారిని సస్పెండ్ చేయాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆదేశించారు. దీంతో ఏడుగురు పోలీస్ అధికారులపై చర్యలు చేపట్టారు. కాన్పూర్, ముజఫర్‌నగర్ జిల్లాల్లో ఇద్దరు చొప్పున, మొరాదాబాద్‌లో ముగ్గురు పోలీస్ అధికారులను సస్పెండ్ చేశారు.

# టీవీకే పార్టీపై ఇంటెలిజెన్స్ నిఘా!

చెన్నై: ప్రముఖ సినీనటుడు విజయ్ నేతృత్వంలోని తమిళ వెట్రి కళగం (టీవీకే)కు రాష్ట్రవ్యాప్తంగా ఏ మేరకు మద్దతు లభిస్తోందన్న విషయంపై రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం ఆరా తీస్తోంది. శాసనసభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఇటీవల విక్రవాండిలో నిర్వహించిన టీవీకే తొలి మహానాడుకు ఐదు లక్షల మందికి పైగా జనసమీకరణ ఎలా సాధ్యమైందనే విషయమై ఇంటెలిజెన్స్ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

మహానాడుకు వచ్చినవారంతా విజయ్ సినిమా నటుడని వచ్చారా లేక పార్టీపై అభిమానంతో వచ్చారా అనే విషయంపై ఆరా తీస్తున్నారు. అదే సమయంలో మహానాడు ఏర్పాట్లకు విరాళాలిచ్చిన ప్రముఖుల వివరాలను కూడా ఇంటెలిజెన్స్ అధికారులు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. పార్టీలో కొత్తగా చేరుతున్న వారి వివరాలు, ఎన్నికల పొత్తుపై ప్రధాన పార్టీల నేతలతో జరుపుతున్న చర్చల గురించి కూడా ఇంటెలిజెన్స్ అధికారులు వివరాలు సేకరించించి రాష్ట్ర ప్రభుత్వానికి త్వరలో సమర్పించనున్నారని తెలుస్తోంది.

ఇదిలావుండగా పుదుకోట జిల్లా గంధర్వకోట సమీపంలో గత రెండు రోజులుగా రెండు వేలకు పైగా ఇళ్లపై టీవీకే జెండాలను స్థానికులు ఎగరేసారు. పార్టీ పతాకావిష్కరణకు స్థానిక నాయకులు పోలీసుల అనుమతి కోరగా, పోలీసులు అనుమతివ్వలేదు. దీంతో స్థానిక నాయకులు ఇళ్లపై జెండాలను ఎగరేశారు.

# త్వరలో కాశ్మీర్ - న్యూఢిల్లీ వందే భారత్ రైలు

## ◆ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన

## చీనాబ్ రైలు వంతెన మీదుగా పరుగులు

న్యూఢిల్లీ: భారతీయ రైల్వేశాఖ కొత్తగా మరో మార్గంలో వందే భారత్ రైలును ప్రవేశపెట్టనున్నది. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్‌లో కాశ్మీర్ నుంచి న్యూఢిల్లీకి అనుసంధానించే వందే భారత్ రైలును వచ్చే ఏడాది జనవరిలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తారని రైల్వేశాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ తెలిపారు. ఈ రైలు ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రైల్వే వంతెన చీనాబ్ రైలు వంతెనగుండా వెళ్తుందని పేర్కొన్నారు.

272 కిలోమీటర్ల యూఎస్‌బీఆర్ఎల్ ప్రాజెక్ట్‌లో రైల్వే 255 కిలోమీటర్ల పూర్తయ్యింది. కత్రా, రిసియా మధ్య 17 కిలోమీటర్లు డిసెంబర్ నాటికి పూర్తి కావాల్సి ఉంది. ఈ ఏడాది చివరికి ప్రాజెక్టు పూర్తవుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని పరిశీలించాల్సి ఉందని.. ఇప్పటికే



సాంకేతిక బృందాలు తనిఖీ చేసి ప్రామాణికంగా ఉండేలా చూస్తున్నారన్నారు. ప్రధాని షెడ్యూల్ ప్రకారం.. జనవరిలో వందే భారత్ రైలు ప్రారంభోత్సవం ఉంటుందని రైల్వేమంత్రి రవ్‌నీత్ సింగ్ పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని పరిశీలించిన తర్వాతే ప్రారంభోత్సవం తేదీని నిర్ణయించనున్నట్లు మంత్రి తెలిపారు. చలికాలంలో హైవేపై ట్రక్కులు, వాహనాల ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాజెక్టు లోయలో ప్రజలకు ఎంతో ఊరట కలుగుతుందన్నారు.

పర్యాటకానికి ప్రోత్సాహకం అందిస్తుందన్నారు. ఇది కశ్మీర్ ప్రజలకు ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధానమంత్రి ఇచ్చిన బహుమతి అని పేర్కొన్నారు. గతంలో ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని.. గత ఎనిమిదేళ్లలో పనులు వేగవంతం చేశామన్నారు. ప్రాజెక్ట్‌లో పాలుపంచుకున్న ఉద్యోగులు, అధికారుల త్యాగాలు, కృషిని మంత్రి గుర్తు చేశారు. డిసెంబరు 25 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లోనూ ఈ ప్రాజెక్టుపై చర్చిస్తామన్నారు. ఇక వందేభారత్ టికెట్ ధర విషయానికి వస్తే.. ఢిల్లీ నుంచి కశ్మీర్‌కు కేవలం రూ.1,500 నుంచి రూ.2100గా నిర్ణయించినట్లు తెలుస్తున్నది. రైలు మార్గమధ్యలో జమ్మూ, శ్రీమాతా వైష్ణోదేవి కత్రాలో స్టాప్స్ ఉంటాయన్నారు. ప్రాజెక్టు అపారమైన పర్యాటక సామర్థ్యం కలిగి ఉందని.. ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని పెంచుతుందన్నారు.